www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
31-7-2024
సంపుటి : 20 సంచిక : 321
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్

### హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి లోకూర్ నియామకం



**హైదరాబాద్:** తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ➤ 2వ పేజిలో..

# విలయంలో వయనాడ్

### విపత్తులో పెరుగుతున్న మృతులు



- విలయంలో చూరల్‌మాలాకు పెద్ద దెబ్బ
- కూలిన వంతెనలు.. దెబ్బతిన్న రోడ్లు
- 107కు చేరిన మృతులు సంఖ్య... మరితం పెరిగే ఛాన్స్
- నేటినుంచి రెండ్రోజులు సంతాప దినాలు
- బాధితులకు సమీప ఆస్పత్రుల్లో చికిత్స
- సహాయక చర్యలకు అడ్డంకిగా వర్షాలు

*వందల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. చురల్‌మలలో కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి.*

**తిరువనంతపురం:** కరళలోని వయనాడ్ జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. మరోవైపు, వయనాడ్ విపత్తు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నుంచి రెండు రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది. వయనాడ్ జిల్లాలో పశ్చిమ కనుమల నడుమ ఆహ్లాదంగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైంది. భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. ఎన్నో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో పదుల సంఖ్యలో ప్రాణాలు ఆ శిథిలాల కింద ఛిద్రమయ్యాయి. వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకు 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవెన్యూ కార్యాలయం వెల్లడించింది. తొలుత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంతమంది బాధితులను సమీపంలోని చురల్‌మల స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. అయితే ప్రమాదవశాత్తూ తెల్లవారుజామున 4 గంటలకు ఈ స్కూల్ సమీపంలో మరోసారి కొండచరియలు పడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కొట్టుకుపోయాయి. కొండచరియల పడటంతో ➤ 2వ పేజిలో..







## యూపిలో మరోమారు కులాల కుంపట్లు 4

# పునరాగమనం

- తెలంగాణ రాజకీయాల్లో సంచలనం
- తిరిగి సొంతగూటికి గద్వాల ఎమ్మెల్యే
- అదేబాటలో తెల్లం వెంకట్రావ్ ఉన్నట్లు ప్రచారం



**హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజంగానే విపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి ఎమ్మెల్యేలు, ఎంపీలు జంప్ అవుతుంటారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నుంచి ఇప్పటి వరకూ అలాగే జరిగింది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. అవును.. బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా ఇప్పుడు మళ్లీ సొంత గూటి వైపు చూస్తున్నారట. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. ఇప్పుడు మనసు మార్చుకుని సొంత పార్టీలోకి వచ్చేశారు. మంగళవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఆయన.. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే, కృష్ణమోహన్ ఘర్‌వాపసీతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలగా.. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు పార్టీని వీడి వెళ్లిన మిగతా ఎమ్మెల్యేలను సైతం తిరిగి రప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ➤ 2 లో..



### వయనాడ్ ఘటనపై ప్రధాని విచారం

- మృతుల కుటుంబాలకు 2లక్షల పరిహారం
- అండగా ఉంటామని సిఎం విజయ్‌కు హామీ

### వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన

- తక్షణం సహాయచర్యలపై లోక్‌సభలో ప్రస్తావన
- అదనపు పరిహారం అందించాలని వినతి

2



### తెలంగాణ రైతులకు

# తీపి కబురు

*తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు.*

- రెండో విడత రుణమాఫీ ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్
- అర్హులకు లక్షన్నర రుణమాఫీ కింద నిధులు విడుదల
- 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల
- రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం అన్న సిఎం రేవంత్




మిగతా 2వ పేజిలో..

## బిఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర

- ఎమ్మెల్యేల యూటర్న్ అంటూ ప్రచారం
- అలాంటిదేమీ లేదు..మరికొందరు చేరుతారు
- మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి ధీమా
- బిఆర్ఎస్ డ్రామాలను నమ్మవద్దన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు





**హైదరాబాద్:** ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని.. అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమేనని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంటకటరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఇదంతా బిఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలని అన్నారు. తమ ఎమ్మెల్యేలు జారిపోవడంతో కొత్త డ్రామాలకు తెర లేపారని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి తేల్చిచెప్పారు. ➤ 2 లో..

## నేడు గవర్నర్‌గా జిష్ణుదేవ్ శర్మ ప్రమాణం



**హైదరాబాద్:** తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 5.03 గంటలకు ఆయన ➤ 2 లో..

## స్కిల్ యూనివర్సిటీతో యువతకు నైపుణ్యాలు

- అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టిన శ్రీధర్ బాబు
- కొత్తవారు చర్చలో పాల్గొనేలా చూడాలన్న కెటిఆర్



**హైదరాబాద్:** స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు అధునాతన పరిజ్ఞానం అందించడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ➤ 2 లో..

## గురుకులంలో కీచకుడు





2

- మదవు మాటలు... వెకిలి చేష్టలు
- తాకరానిచోట తాకుతూ...
- విద్యార్థులకు నరకం చూపిన సారు
- చితకబాది పోలీసులకు అప్పగించిన పేరెంట్స్
- పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు

**ఇల్లందు,జూలై30(నినాదం న్యూస్):** చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కామ పిశాచిలా మారాడు. చదువు చెప్పి విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాల్సివాడు కామంతో కళ్లుమూసు కుపోయి నీచంగా ప్రవర్తించాడు. ఈ ఘటన ఇల్లందు గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వెలుగుచూసింది.

# విలయంలో వయనాడ్

అయితే ఎడతెరిపి లేని వర్షం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముండకైలో ఈ మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం. వరద, బురద ప్రవాహంతో వందల మంది కొట్టుకుపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయక బృందాలు గాలింపు చేపడుతున్నారు. డ్రోన్లు, జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నారు. ఈ విలయంలో చూరల్ మాలా పట్టణం సగం వరకూ తుడిచి పెట్టుకుపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. చూరల్ మాలాలో బ్రిడ్జ్ కూలిపోవడంతో సుమారు 400 కుటుంబాలు అక్కడ చిక్కుకుపోయాయి. వరద కారణంగా రోడ్లు, వంతెనలు సైతం పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో రెస్క్యూ ఆపరేషన్స్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక బృందం, జాతీయ విపత్తు స్పందన దళాలు, ఆర్మీ వర్షంలోనే సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. సుమారు 225 మంది సైనిక సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ 220 మందిని అధికారులు రక్షించి వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వయనాడ్ విలయానికి చెందిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తీవ్రంగా ప్రవహిస్తున్న నీటిలో ఓ కారు కొట్టుకుపోయింది. ముందక్కాయిలో ఉన్న ఓ మదరసాలో 150 మంది చిక్కుకున్నారు. 4 గంటల్లోనే మూడుసార్లు కొండచరియలు విరిగిపడడంతో.. రోడ్లు, బ్రిడ్జులు కొట్టుకుపోయాయి. రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో.. రైలు సర్వీసులను అధికారులు ఎక్కడికక్కడ నిలిపివేశారు.

**వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన**

వయనాడ్‌లో విషాదంలోపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దాదాపు 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. అదనపు పరిహారం అందించాలని కోరారు. వయనాడ్ విషాదం నేడు పార్లమెంట్‌లోని లోక్‌సభలో చర్చకు వచ్చింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ అంశంపై మాట్లా డుతూ వయనాడ్‌లో పలుమార్లు కొండచరియలు విరిగిప డ్డాయి. ఇప్పటి వరకు దాదాపు 70 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ముండకై గ్రామంలో నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది. రక్షణ మంత్రి, కేరళ ముఖ్యమంత్రితో నేను చర్చించాను. అంతేకాదు.. బాధితులకు తక్షణమే నష్టపరిహారం పెంచి పంపిణీ చేయాలన్నారు. వయనాడ్, పశ్చిమ కనుమల్లో గత కొన్నేళ్లుగా చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచి ఉంది. ఇటువంటి ఘటనలు మన దేశంలో పెరిగిపోయాయి. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పర్యవరణ విపత్తులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వయ నాడ్‌లో కొండచరియలు, బురద విరుచుకుపడిన ఘటనలో ఇప్పటి వరకు 63 మరణించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకరి ని రక్షించాయి. ఈ బృందాలు బాధితులను నదిపై నుంచి తరలి స్తున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ అత్యవసర సమా వేశం నిర్వహించారు. హెల్త్ వర్కర్ల లీవ్‌లను తక్షణమే రద్దు చేశారు. మృతుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో.. మృతదే హాలను బంధువులకు అప్పగించేందుకు సమీప వైద్యశాలల్లో పోస్టుమార్టం ప్రక్రియను వేగవంతం చేశారు. మరో 108 అంబులెన్స్‌లను అదనంగా వయనాడ్ తరలించనున్నారు. కోజికోడ్, కన్నూర్, త్రిశూర్ మెడికల్ కాలేజీల నుంచి ప్రత్యేక వైద్య బృందాల తరలింపు చేపట్టారు. అవసరాన్ని బట్టి తాత్కా లిక ఆసుపత్రి, మార్చురీ ఏర్పాటుకు సన్నాహాలు. దీంతోపాటు కేరళ మెడికల్ సర్వీస్ కార్పొరేషన్ నుంచి అదనపు ఔషధాల తరలింపునకు ఆదేశాలు.

**వయనాడ్ ఘటనపై ప్రధాని విచారం**

కేరళలోని వయనాడ్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించిన విష యం తెలిసిందే. భారీ వర్షాలకు మెప్పాడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడటంతో 70మంది వరకు మంది జలసమాధి అయ్యారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పనరయి విజయన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు మోదీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితి, అక్కడ సాగుతున్న సహాయకచర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. కేంద్రం నుంచి అన్నివిధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. మరోవైపు ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ఘటనలో మృతి చెందినవారికి పీఎం ఎన్ఆర్ఎఫ్ కింద రూ.2 లక్షలు పరిహారం చెల్లిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నట్లు ఎక్స్‌లో పేర్కొంది..

# తెలంగాణ రైతులకు తీపి కబురు

**హైదరాబాద్** :రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన అంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు. గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ' రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం. ఆగస్టులో రూ.2 లక్షల్లోపు ఉన్న రుణమాఫీని కూడా అమలు చేస్తాం. పంటలబీమా ద్వారా రైతులకు అండగా ఉంటాం. త్వరలోనే గతంలో కంటే భిన్నంగా రైతుభరోసా విధివిధానాలు రూపొందిస్తాం. ఐదేళ్లలో 5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ వేయాలని కోరుతున్నాం. అనేక రాష్ట్రాలకు పామాయిల్ సరఫరా చేసే స్థాయికి మనం చేరాలి. రైతేరాజు అనే నినాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్థం చెబుతోందని తుమ్మల అన్నారు. రాహుల్ గాంధీ హామీలు ఇచ్చినప్పుడు అందరూ అనుమానాలు వ్యక్తం చేశారని, వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ రుణమాఫీ చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతుల మేలుకోరే రుణమాఫీపై శరవేగంగా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రెండో విడతగా రుణమాఫీ పొందిన లబ్దిదారులకు ఆయన అభినందనలు తెలిపారు.

# గురుకులంలో కీచకుడు

వివరాల్లోకెళ్తే.. ప్రభుత్వ పాఠశాలలో రాందాస్ సిఆర్టి ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అయితే అదే స్కూల్లో చదువకునే బాలికలపై కన్నేసిన అతడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో టీచర్ తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని బాలికలు తల్లిదండ్రులకు తెలపడంతో మంగళవారం సదురు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న ఇల్లందు పోలీసులు పాఠశాలకు చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులను సముదాయించి ఉపాధ్యాడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కాగా విషయం బహిర్గతం కావడంతో సమాచారం అందుకున్న ఏటిడబ్ల్యూఓ రాధ పాఠశాలకు చేరుకున్నారు. అనంతరం ఆమె, హెడ్మాస్టర్ కమ్ వార్డెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న పద్మావతి కలిసి సదరు ఉపాధ్యాయుడిని ప్రశ్నించారు . ఈ ఘటన పై వివరణ ఇవ్వాలన్నారు. విలేకరులతో మాట్లాడు తూ.. గత ఏడాది సైతం సదరు ఉపాధ్యాధుడు ఇదే తరహా లో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో విషయం తెలుసుకొని స్థానిక ఏటిడబ్ల్యూఓ, డిడి, పిఓ లకు లిఖితపూర్వ కంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో ఆ ఉపాధ్యాయుడిని మందలించి మానవతా దృక్పథంతో వదిలేశామన్నారు. మరో మారు పునరావృతం కాకుండా రిటర్న్ గా క్షమాపణ పత్రం రాసి ఇచ్చాడని తెలిపారు. అయితే ఏడాది మరవకముందే విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తిస్తూ ఇదే తీరు కొనసాగుతుండటంతో విద్యార్థినిలు తన దృష్టికి తీసుకొచ్చారని వారి తల్లిదండ్రులకు సైతం చెప్పడం తో సదురు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారన్నారు. విద్యార్థినుల సంక్షేమమే తనకు ముఖ్యమని ఇలాంటి ఉపాధ్యాయులకు ఎలాంటి పరిస్థితుల్లోనూ సహకరించ మన్నారు. బాధ్యత కలిగిన హెడ్ మాస్టర్ ఈ ఘటనపై తన తప్పేం లేదని విద్యార్థినులకు అన్ని రకాలుగా అండగా నిలు స్తానని పాఠశాల విద్యార్థినులతో వివరణ ఇప్పించడం గమనార్హం.

**ఐ హేట్ ఫ్యాట్ గర్ల్స్...**

తమకు పాఠాలు చెబుతూ సదరు ఉపాధ్యాయుడు గత కొన్ని రోజులుగా తాకరానిచోట.. తాకుతూ.. ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విద్యార్థినిలు ఆరోపించారు. అసభ్యంగా ప్రవర్తిస్తూ బూతు పురాణాలతో డబుల్ మీనింగ్ మాటలు మాట్లాడుతుంటే పేరెంట్స్, హెడ్ మాస్టర్ కు ఫిర్యాదు చేస్తామని, ఎంత చెప్పినప్పటికీ తీరు మారలేదని ఇంకా ఎక్కువ పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి చెప్పకుంటారో చెప్పుకోండి ఏం చేసుకుంటారో చూద్దామని బెదిరించేవాడని, లావుగా ఉన్న వారిని 'ఐ హేట్ ఫ్యాట్ గర్ల్స్' అంటూ కామెంట్ చేసే వాడని విద్యార్థినులు వివరించారు. మాట వినకుంటే ఆయనకు ఇష్టం ఉండదని, వారికి పాఠాలు చెప్పనని హెచ్చరించేవాడని ఆరోపించారు.

**ఇలాంటి టీచర్లను బయటకు తిరగనివ్వద్దు...**

ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తే అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఇలాంటి ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఫోక్సో కేసు నమోదు చేసి బయట తిరగనివ్వద్దని తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తమ బిడ్డలకు జరిగిన తీరు మరెవరికీ జరగకుండా విధుల నుంచి తప్పించి బలమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు.

**తాగే నీళ్లల్లో జెర్రీలు..పురుగులు...**

ఓ వైపు విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ పై కీచక ఆరోపణలు..మరో వైపు విద్యార్థినులు తాగే నీళ్లల్లో జెర్రీలు..పురుగులు ఉండడంతో ఆశ్రమ పాఠశాల బాధ్యులు ఎంతో నిర్లక్ష్యంతో ఉన్నారనేది దీనికి నిదర్శనం. అప్పటికే కోపంతో ఉన్న తల్లిదండ్రులకు ఈ దృశ్యం కంట పడడంతో హెడ్ మాస్టర్ ను నిలదీశారు. దీంతో వెంటనే అక్కడున్న సిబ్బందితో మంచి నీళ్ళ ట్యాంకులను శుభ్రం చేయించారు.

**ఫోక్సో కేసు నమోదు : సీఐ**

టీచర్ రాందాసు పై ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎస్సై నాగుల్ మీరా ఖాన్ నిందితున్ని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించగా, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తున్నట్లు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు.

# నేటితో ముగియనున్న ఐటి రిటర్న్లు

## దాఖలు చేయకుంటే జరిమానాలు తప్పవు

న్యూఢిల్లీ : ఆదాయపు పన్ను చెల్లింపుదారులు రిటర్నులను దాఖలు చేసేందుకు గడువు జులై 31 బుధవారంతో ముగియనుంది. ఇప్పటికైతే పొడిగించే సూచనలేవీ కనిపించడం లేదు. గతేడాది కూడా ఇలాగే పొడిగించలేదు. గడువు దాటిన తర్వాత అపరాధ రుసుముతో చెల్లించే వీలున్నప్పటికీ.. పాత విధానం (క్షటె బిజీలీ స।ణతిప।) ఎంచుకునే వారు మాత్రం ప్రయోజనాలు కోల్పోవాల్సి ఉంటుంది. ఎవరైతే పాత పన్ను విధానంలో ఐటీఆర్గ్ ÷ల్ చేయాలనుకుంటున్నారో పెనాల్టీ చెల్లించడంతో పాటు అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ అవసరం లేని వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు జులై 31లోపు ఐటీఆర్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం రెండు రకాల పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. అందులో కొత్త పన్ను విధానమే డిఫాల్ట్‌గా ఉంటుంది. గడువులోపు ఐటీఆర్ దాఖలు చేస్తే ఏది ప్రయోజనకరమైతే ఆ విధానానికి మారే అవకాశం ఉంటుంది. నిర్దేశిత గడువు దాటిన తర్వాత కొత్త పన్ను విధానం మాత్రమే అమల్లో ఉంటుందని ఐటీఆర్ వెబ్‌సైట్ పేర్కొంటోంది. అంటే పాత పన్ను విధానం ఎంచుకునే ఆప్షన్ ఉండబోదు. డెడ్‌లైన్ ముగిశాక బిలేటెడ్ ఐటీఆర్‌ను కేవలం కొత్త పన్ను విధానంలో మాత్రమే దాఖలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పాత పన్ను విధానంలో మినహాయింపులు క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని ట్యాక్స్‌పేయర్లు కోల్పోతారు.

దానివల్ల కొత్త పన్ను విధానం కింద అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. మరోవైపు ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇప్పటికీ చిన్న చిన్న సమస్యలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో పాటు గడువు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు పెంచే ఉద్దేశమేదీ లేదని ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే స్పష్టంచేసింది. జులై 30వ తేదీ వరకు 6 కోట్ల మందికి పైగా రిటర్నులు దాఖలు చేయగా.. అందులో 70 శాతం మంది కొత్త పన్ను విధానాన్నే ఎంచుకున్నారని రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా వెల్లడించారు.

## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఛైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని ఛైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ ఛైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నూతన చైర్మన్‌ను నియమించింది.

# పునరాగమనం

ఇవాళ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావ్ కలిశారు. అనంతరం కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఇవాళో రేపో ఆయన కూడా బీఆర్ఎస్‌లోకి పునరాగమనం చేస్తారని గట్టి ప్రచారమే నడుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో మాత్రమే గెలుపొంది.. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఆ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు వరుసగా బీఆర్ఎస్‌ను వీడటం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దాదాపు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరే కాదు.. ఇంకో పది మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని, బీఆర్ఎస్‌కు విపక్ష హోదా ఉండని కాంగ్రెస్ నేతలు గట్టి ప్రకటనలే చేశారు. ఆషాఢమాం అయిపోయిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని హస్తం పార్టీ నేతలు జోరుగా ప్రచారం చేశారు. ప్రకటనల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే, ఇక్కడే చిన్న ట్విస్ట్ చోటు చేసుకుంది. ఓవైపు చేరికలుంటాయని భావించిన కాంగ్రెస్‌కు.. ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి రూపంలో రివర్స్ షాక్ తగిలింది. కాంగ్రెస్ వద్దు బీఆర్ఎస్ కావాలి అంటూ రిటర్న్ అయ్యారు. ఈయనొక్కరే కాదు.. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మరికొందరు ఎమ్మెల్యేలు సైతం తిరిగి సొంత గూటికి చేరుతారని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ పునరాగమనం దాదాపు ఫిక్స్ అవగా.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కూడా తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతారని గులాబీ పార్టీ అగ్రనేతలు చెబుతున్నారు. తెలంగాణలో ప్రస్తుతానికైతే ఎమ్మెల్యేల ఫార్వర్డ్, రివర్స్ జంపింగ్ గేమ్స్ నడుస్తున్నాయి. కాంగ్రెస్ నేతలైతే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యిందని చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ మాత్రం ఘర్ వాపసీ కార్యక్రమం చేపట్టింది. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వాళ్లు తిరిగి వస్తారని, వారితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం తమ పార్టీలోకి వస్తారని గులాబీ పార్టీ పెద్దలు ప్రకటిస్తున్నారు. మరి రానున్న రోజుల్లో ఘర్ వాపసీ ఊపందుకుంటుందా? లేక కాంగ్రెస్ చెప్పినట్లు ఉన్నోళ్లను సైతం లాగేసుకుంటుందా? అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## బిఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర

మంగళవారం నాడు అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారని అన్నారు. తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారని చెప్పారు. తమ దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఎవరు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..తిరిగి సొంతగూటికి చేరుతున్నారని వస్తున్న వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. చాంబర్ కు వెళ్లినంత మాత్రానా పార్టీలో చేరినట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా నా చైర్ దగ్గరకు వచ్చి మాట్లాడారా?. ఆయన కాంగ్రెస్ లో చేరినట్లేనా అని అన్నారు. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అలాగే కలిసి ఉంటాడు.. ఆయన ఎక్కడికి వెళ్లడు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టిగా చెప్పారు. జగదీష్ రెడ్డి నేను అన్న మాటలకు ఒప్పుకున్నారు.. సీఎంరేవంత్ రెడ్డి ఫారిన్ వెళ్లే నేను ఉన్నాగా చూసుకోవడానికి .. బీఆర్ ఎస్ నేతలకు నేను చాలు అని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో ప్రధానిని కలుస్తా.. రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతా అన్నారు. బీఆర్ ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ఇస్తామన్నారు. ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ కు త్వరలోనే రీ టెండర్ పిలుస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తు పనులు చేపడతామన్నారు. ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత చాలా కీలకమైనది.. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడే ఆ పార్టీపై ఆశలు వదులుకున్నారు. కేసీఆర్ కు ప్రజలమీద ప్రేమ లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురు కలిసి రేవంత్ రెడ్డిని ఓడించలేకపోయారు అని అన్నారు. ఎమ్మెల్యేలు ఎవరు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌కు అక్కడి స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ కావాలనే లీక్‌లు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన అందరూ ఎమ్మెల్యేలు పార్టీలోనే ఉంటారని.. బీఆర్ఎస్ నుంచి ఇంకా ఎమ్మెల్యేలు వస్తారని ఆది శ్రీనివాస్ తేల్చిచెప్పారు. తాను కచ్చితంగా మంత్రిని అవుతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ శాఖకు మంత్రి అవుతాననేది మాత్రం చెప్పలేనని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేను తానని గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి రాకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మంగళవారం నాడు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్ర జనాభాలో 40శాతం జనాభా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించినట్లేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ పార్టీలో బి తొలగించి తిరిగి టి పెట్టే దమ్ముందా అని మాజీ మంత్రి కేటీఆర్‌కు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. డిఎంకె, టిఎంసి లాంటి పార్టీలకు ఒక ఫిలాసఫీ ఉందని బీఆర్ఎస్‌కి ఏ ఫిలాసిఫీ ఉందని ప్రశ్నించారు. అధికారం ఉన్నపుడే బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఏం చేయలేకపోయిందని.. ఇప్పుడేం చేస్తారని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డికి ఓపిక లేదని.. నియోజకవర్గంలో ఆయన చెప్పినట్లు పార్టీ యావత్ ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన మనుషులకు అవకాశాలు ఉండాలి అని అడిగారని.. దానికీ కుడా సరే అన్నామని చెప్పారు. జిల్లాలో బీసీ మహిళా అయిన జెడ్పీ చైర్మన్‌ను ఎక్కడికి రావొద్దన్నారని.. ఆమెను అధికార కార్యక్రమాలకు పిలవద్దు అన్నారని ఇది సాధ్యం కాదని తేల్చి చెప్పామని అన్నారు. మంగళవారం నాడు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి పార్టీలో అధికారులపై గ్రిప్ సంపాదించుకోవాలన్నారు. రాష్ట్రంలో పథకాలు అమలు కావడం లేదన్నారని.. అన్నీ చేసి చూపిస్తున్నామని తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో కుంభకోణం గురించి ప్రజలందరికి తెలుసునని చెప్పారు.

## స్కిల్ యూనివర్సిటీతో యువతకు నైపుణ్యాలు



కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంగళవారం ఆయన శాసనసభలో ప్రవేశపె ట్టారు. ఇది ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు కానుంది. ఈ యూనివర్సిటీ ద్వారా రాష్ట్రంలో ఆర్థికాభి వృద్ధితో పాటు ఉద్యోగ కల్పన దిశగా సర్కారు ముందడుగు వేసిందని మంత్రి అన్నారు. నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఆర్థిక ప్రణాళికల వ్యూహాత్మక పెట్టుబడిగా శ్రీధర్‌బాబు అభివర్ణించారు. సోమవారం ఉదయం 10 గంట లకు శాసనసభ ప్రారంభం కాగా, మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు సభ కొనసాగిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కీలక సూచన చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో కేటీఆర్ ఈ సూచన చేశారు. ఒకే రోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో మంగళవా రం తెల్లవారుజామున 3 గంటల వరకు సభను నడిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నాము. కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారు.. వారందరూ మాట్లాడాలని అనుకుంటున్నారు. ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా.. రోజుకు 2 లేదా 3 పద్దులపైన చర్చ పెట్టాలని కోరుతున్నాం. రేపు ద్రవ్య వినిమయ బిల్లు పెడుతున్నారు. ఈ సమావేశాలు అయిపోయాయి. కానీ వచ్చే అసెంబ్లీ, బ్జడెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలి. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉంటుంది. వచ్చే సెషన్‌ను అవసరమైతే 20 రోజులు పెట్టాలి. మా వైపు నుంచి తప్పకుండా కో ఆపరేషన్ చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## నేడు గవర్నర్‌గా జిష్ణుదేవ్ శర్మ ప్రమాణం

గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

# సంపాదకీయం

## చిత్తశుద్ధితో హామీల అమలుకు కాంగ్రెస్ కృషి !

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నది. పక్షం రోజుల్లో రెండు విడుతల రుణమాఫీ చేపట్టింది. అలాగే అసెంబ్లీలో ప్రజాస్వామ్యయుతంగా చర్చలు సాగుతున్నాయి. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఏనాడూ చర్చ జరిగిన సందర్భం లేదు. ఎమ్మెల్యేలు మాట్లాడుతుండగానే మైక్ కట్ అయ్యేది. వారికి మాట్లాడే అవకాశం ఉండేది కాదు. నాలుగైదు రోజులు అసెంబ్లీ జరిపి మమ అనిపించేవారు. పద్దులను మమ అనిపించేవారు. మాట్లాడే వారికి ఛాన్స్ వచ్చేది కాదు. సస్పెండ్ చేసి బయటకు పంపేవారు. పూర్తిగా సభనుంచి బహిష్కరించి, ఇద్దరు ఎమ్మెల్యేలను అనర్హులను చేసిన ఘనత కూడా బిఆర్ఎస్ ప్రభుతత్వం దక్కించుకుంది. కానీ ఇప్పుడు అసెంబ్లీ జరుగుతున్న తీరు చూస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకు వస్తున్నాయి. తప్పులు చేసి, అప్పులు చేసి, జనాలకు కుచ్చుటోపీ పెట్టిన నాటి బిఆర్ఎస్ నేతలు కూడా స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. ఏడు నెలల ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇదంతా కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛగానే చూడాలి. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే రెండో విడత రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసింది. భారీ కార్యక్రమం ఏర్పాటు చేసి తమ లక్ష్యశుద్దిని, చిత్తవుద్దిని చాటుకుంది. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వాన్ని గాడిలో పెట్టుకుంటూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై శ్వేతపత్రాలను విడుదల చేస్తూ..హామీలను అమలు చేస్తూ సాగుతోంది. ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ తన ప్రధాన హామీలకు గ్యారెంటీ ఇస్తోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోందని ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీలో లక్షన్నర రుణమాఫీని ఎట్టకేలకు మంగళవారం అమలు చేశారు. అలాగే 2లక్షల రుణాలను కూడా పంద్రాగస్ట్ లోగా పూర్తి చేయాలన్న సంకల్పాన్ని ప్రకటించింది. మిగతా హామీలకు కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. కాంగ్రెస్ అంటే కుమ్ములాటలు అన్న గత చరిత్రను కాలరాస్తూ సమిష్టిగా ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి సంక్షేమం తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో రైతురణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలను మాఫీ చేసిన రెండు వారాల్లో లక్షన్నర హామీని కూడా మంగళవారం అమలు చేశారు. ఈ క్రమంలో రైతన్నల ఖాతాల్లో మాఫీ నగదు జమ కానుంది. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్ములకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం.కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమాఫీ హామీ సక్రమంగా నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురు దాడితో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అసెంబ్లీ వేదికగా వారు చేస్తున్న ప్రసంగాలే ఇందుకు నిదర్శనం. విద్యుత్ కొనుగోళ్లు, ఫోన్ ట్యాపింగ్, జిఎస్టీ స్కామ్ తదితర స్కామ్‌లు బయటపడుతున్నా నోరు మెదపకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలా ఎదురుదాడి చేసేందుకు అసంబ్లీలో అవకాశం కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీతదేనని చెప్పాలి. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా బిఆర్ఎస్ నేతలు పెట్టుకున్నారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. ఇప్పుడు 30వ తేదీన లక్షన్నర రుణమాఫీని అమలు చేశారు. రెండోదశ రుణమాఫీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాల ను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకోకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్న వేళ బిఆర్ఎస్, బిజెపిలు సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు. గత పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్ నేతలు, కేంద్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని బిజెపి నేతలు ఇక్కడ మాత్రం విర్శలు చేసి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నారు. అదేపనిగా తప్పుడు ప్రచారాంతో పక్కదారి పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. లేదు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా మంగళవారం సాయంత్రంలోపు రైతులరుణ ఖాతాల్లో రూ.లక్షన్నర వరకు డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి ప్రభుత్వం అడుగులు వేసింది. మొత్తం 31వేల కోట్ల రుమాఫీని పూర్త ఇచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలి. వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దని సూచనలు ఇచ్చారు. మొత్తంగా అసెంబ్లీలో ప్రజాస్వామ్యం నిలిచింది. రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామీ అమలు జరిగింది. 500 కే సిలిండర్ ఇస్తున్నారు. 200కే విద్యుత్ ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కూడా శ్రీకారం చుట్టారు. అవికూడా త్వరలోనే పట్టాలకు ఎక్కనున్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సిందే. అన్నింటికి మించి పారదర్శకంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి బృందాన్ని అభినందించాల్సిందే.

# ఆసక్తికరంగా తెలంగాణ రాజకీయాలు

**అనూహ్యంగా ఎమ్మెల్యే బండ్ల యూ టర్న్ - తిరిగి బిఆర్ఎస్‌లోకి వెళ్లిన గద్వాల ఎమ్మెల్యే**



**హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏకంగా 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా హస్తం పార్టీ అడుగులు వేస్తోందనే చర్చలు జోరుగా సాగాయి. బీఆర్ ఎస్ చుట్టూ కాంగ్రెస్ మైండ్ గేమ్ నడుస్తోందని అనుకుంటున్న తరుణంలో గద్వాల ఎమ్మెల్యే యూ టర్న్ తీసుకున్నారు. తిరిగా ఆయన సొంతగూడు బిఆర్ఎస్‌లో చేరారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినట్లే చేరి తిరిగి బిఆర్ఎస్‌లోకి వెళ్లారు. ఇప్పుడు ఈ వ్యవహారం చూస్తుంటే కాంగ్రెస్‌లోకి వచ్చేవారికి పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదని, బిఆర్ఎస్‌లో ఉంటే రాజకీయంగా ప్రయోజనం ఉంటుందన్న భావన ఉంది. కాంగ్రెస్ నేతల కామెంట్స్ చూస్తుంటే అదే అనిపిస్తుంది. ఒకవైపు ఎమ్మెల్యేల జాయినింగ్స్‌తో బీఆర్ఎస్ఎల్‌పీ.. కాంగ్రెస్‌లో విలీనం ఖాయమని చెప్తూనే.. మరోవైపు.. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కామెంట్స్ చేయడం ఆసక్తిగా మారుతోంది. బీఆర్ఎస్ విలీనంపై కోమటిరెడ్డి కామెంట్స్ వెనుక ఉన్న అర్థం ఏంటన్నది తెలియాలి. నిజానికి అంత ఆకాంగ్రెస్‌లో చేరుతారని అనుకున్నారు. కాంగ్రెస్ మైండ్ గేమ్ విమర్శలను బీఆర్ఎస్ ఎలా తిప్పికొట్టబోతోందన్నదీ ఆసక్తికరంగా మారింది. అయితే.. సరిగ్గా ఇలాంటి సమయంలోనే బీఆర్ఎస్ విలీనంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగినా మోదీ సర్కార్‌ను కేసీఆర్ ఎందు కు ప్రశ్నించలేదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనానికి చర్చలు జరుగుతున్నాయనేదానికి ఇదే నిదర్శనమని చెప్పారు. బీజేపీలో విలీనానికి అడుగులు పడుతుండడంతోనే కేంద్రాన్ని కేసీఆర్ ఒక్క మాట అనడంలేదని ఆరోపించారు. వాస్తవానికి.. ఇప్పటికే 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా త్వరలోనే కాంగ్రెస్‌లో చేరతారని హస్తం పార్టీ నేతలు లీకులు ఇచ్చారు. దాంతో.. బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం ఖాయమనే సంకేతాలు వచ్చాయి. బీఆర్ఎస్ఎల్పీ విలీనంపైనే పెద్దయెత్తున చర్చలు సాగుతుండగా.. బీఆర్ఎస్ పార్టీ విలీనంపైనా తమకు పక్కా సమాచారం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన కామెంట్స్ ఆసక్తిగా మారుతున్నాయి. అంటే.. ఈ లెక్కన.. బీఆర్ ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం అయితే.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కాబోతుందా అనే సందేహాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. అటు.. కాంగ్రెస్ నేతల కామెంట్స్‌ను బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కాంగ్రెస్ మైండ్‌గేమ్ విమర్శలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. మొత్తంగా.. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం ఖాయమన్న కోమటిరెడ్డి కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. అయితే అనూహ్యంగా బండ్ల వోనక్కి వెళ్లడంతో బిఆర్ఎస్ ఎత్తుకు పె ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. వెళ్లిన వారు తిరిగి వస్తారన్న ధీమాలో ఉన్నారు.

# యూపిలో మరోమారు కులాల కుంపట్లు

**2027 అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటినుంచే కరత్తు - పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ఆధారంగా సమాజ్‌వాదీ వ్యూహం**



**లక్నో:** లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఊహించని దెబ్బకొట్టిన ఉత్తర్‌ప్రదేశ్‌లో కులసమీకరణాలు బాగా ఉపయోగ పడ్డాయి. కులగణనతో పాటు, కుల సమీకరణ ఆధారంగా కాంగ్రెస్, సమాజ వాదీ పార్టీలు ప్రజల్లోకి వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు. ఇప్పుడు ఇదే కుల సమీకరణాలతో రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇప్పటి ఉంచే పావులు కదుపుతున్నారు. మరో రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకుని మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కమలనాథులు భావిస్తుంటే.. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకుంటూ కలసికట్టుగా కమలదళాన్ని ఓడించాలని విపక్ష కూటమి పార్టీలు సమాజ్‌వాదీ, కాంగ్రెస్ భావిస్తున్నాయి. ఈ క్రమంలో వివిధ వర్గాల ప్రజలను ఆకట్టుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని చిత్తు చేసే ప్రయత్నాల్లో రెండు కూటములు మునిగి తేలాయి. యాదవులు మినహా ఇతర ఓబీసీ సామాజికవర్గాలు, అగ్రవర్ణాలు, దళిత వర్గాల్లో కొందరి అండతో వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చిన బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో ఈ మూడు వర్గాలు దెబ్బకొట్టాయి. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని విపక్షాలు చేసిన ప్రచారం ప్రభావంతో దళిత, ఓబీసీ వర్గాల్లో చాలా మంది దూరమవగా.. టికెట్ల కేటాయింపులో ఠాకూర్లకు తగిన ప్రాతినిథ్యం, ప్రాధాన్యత దక్కలేదన్న ఆక్రోశానికి తోడు.. తమ వర్గానికే చెందిన యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను బీజేపీ అగ్రనాయకత్వం దూరం పెడుతోందన్న భావన ఆ వర్గం ఓటర్లలో నెలకొంది. ఫలితంగా వారంతా కలసికట్టుగా బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా పనిచేశారు. తమ సంఖ్యాబలం పెద్దగా లేనప్పటికీ, రాష్ట్రంలో భూస్వామ్య సామాజికవర్గమైన ఠాకూర్లు అనేక ఇతర వర్గాలను ప్రభావితం చేయగలరు. ఈ కారణాలు బీజేపీకి శరాఘాతంగా మారాయి. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు (80) ఉన్న ఈ రాష్ట్రంలో కమలదళం గత ఎన్నికలతో పోల్చితే ఏకంగా 9.57 శాతం ఓట్లను కోల్పోయి 43.31శాతం ఓట్లతో కేవలం 36 సీట్లను గెలుపొందగలిగింది. అదే సమయంలో విపక్ష కూటమి 19.05 శాతం ఓట్లను పెంచుకుని 43.52శాతంఓట్లతో 43 సీట్లను గెలుపొందింది. ఇప్పుడు ఇదే సూత్రం ఆధారంగా కులగణన డిమాండ్‌ను కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఇది తమకు లాభిస్తుందన్న భావనలో ఉంది. పార్లమెంటులో కూడా అవకాశం వచ్చినప్పుడల్లా కులగణన అంశాన్ని లేవనెత్తుతోంది. ఈ క్రమంలో రానున్న రాజరీయాల్లో మరింతగా లబ్ది పొందేలా ప్రణాళికలు సిద్దం చేస్తోంది. అధికార, విపక్ష కూటముల మధ్య ఓట్ల శాతంలో పెద్ద తేడా లేనప్పటికీ బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ దాదాపు 10 శాతం ఓట్లను కోల్పోవడంతో సీట్ల సంఖ్యలో భారీగా కోత పడింది. ఈ ఎన్నికల ఫలితాలపై జాతీయ, రాష్ట్రస్థాయిలో అంతర్మథనం, ఆత్మపరిశీలన చేసుకున్న కమలదళం.. తమకు దూరమైన దళిత, ఓబీసీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచిన ఓబీసీల్లో విశ్వాసం కల్గిస్తూ.. దళితవర్గాలను ఆకట్టుకోవడంపై బీజేపీ దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత యూపీలో పార్టీలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నియమితులైన వారిలో ఓబీసీ, దళిత వర్గాలకు చెందిన నేతలకు అగ్రభాగం దక్కింది. మోడీ ప్రభుత్వం శనివారం కొత్తగా ఆరుగురు గవర్నర్లను నియమించింది. వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నేతలున్నారు. ఒకరు సంతోష్ కుమార్ గంగ్వార్ కాగా, మరొకరు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య. సంతోష్ కుమార్ గంగ్వార్‌ను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించగా, లక్ష్మణ్ ఆచార్యను అస్సాం గవర్నర్‌గా నియమిస్తూ.. మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గవర్నర్ నియామకానికి ముందు, స్వామి ప్రసాద్ మౌర్య రాజీనామాతో ఖాళీ అయిన శాసన మండలి స్థానానికి మౌర్య సామాజిక వర్గానికి చెందిన బహోరన్ లాల్ మౌర్యను బీజేపీ ఎమ్మెల్సీగా చేసింది. సంతోష్ కుమార్ గంగ్వార్ మరియు బహోరన్ లాల్ మౌర్య ఇద్దరూ ఓబీసీ వర్గాలకు చెందిన నేతలే. ఇకపోతే లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య దళిత వర్గానికి చెందిన నేత. ఓబీసీ ఓట్ల ఆధారంగానే ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన రాజకీయ అజ్ఞాతవాసాన్ని ముగించింది 2014 నుంచి వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చింది. అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ తన రాజకీయ పునాదిని వెనుకబడిన తరగతులు, దళిత్, అల్ప సంఖ్యాక్ వర్గాలకు మాత్రమే పరిమితం చేయకుండా, అగ్రవర్ణాల్లో గణనీయమైన సంఖ్యలో ఉన్న బ్రాహ్మణులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తోంది. తద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది రాష్ట్ర అధికార పీఠంపై పాగా వేయాలని అఖిలేశ్ యాదవ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీ శాసనసభాపక్ష నేతగా బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మాతా ప్రసాద్ పాండేను నియమించారు. నిజానికి ఈ బాధ్యతను తమ కుటుంబానికి చెందిన శివపాల్ యాదవ్ లేదా పార్టీలో సీనియర్లుగా ఉన్న ఇంద్రజిత్ సరోజ్, రామ్ అచల్ రాజ్‌భర్ తూఫానీ సరోజ్ వంటి ఓబీసీ నేతల్లో ఒకరిని నియమిస్తారని అందరూ భావించారు. కానీ అందరి ఊహలు, అంచనాలను తలకిందులు చేస్తూ అఖిలేశ్ యాదవ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. అప్పటి వరకు ఓబీసీల పేరుతో యాదవులకు మాత్రమే ప్రాధాన్యత దక్కగా, దళిత రాజకీయాల్లో 'జాతవ్' వర్గానికి చెందిన దళితులకు మాత్రమే ప్రాధాన్యత దక్కింది. బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలితంగా ఈ రెండు వర్గాల్లో మిగతా సామాజికవర్గాలు కమలదళం వెంట నడిచాయి. బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలించలేదు. యాదవులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తారన్న ముద్రను చెరిపి వేయాలన్న సంకల్పంతో అఖిలేశ్ యాదవ్ తన కుటుంబానికి చెందిన 5 గురు యాదవులకు తప్ప మరెవరికీ టికెట్ ఇవ్వకుండా ఇతర ఓబీసీ వర్గాలకు టికెట్లు కేటాయించారు. ఫలితంగా కుర్మీ, కొయేరీ, నిషాద్ వంటి ఓబీసీ కులాలు ఈసారి సమాజ్‌వాదీ పక్షాన నిలిచాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్న ఓబీసీలు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. అందుకే అన్ని పార్టీలు ఈ వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓబీసీ కులాల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే, బీజేపీ, దాని మిత్రపక్షాల ఓట్ల శాతం తగ్గుముఖం పట్టగా, ఎస్పీ, కాంగ్రెస్ కూటమికి లబ్ది చేకూరింది. ఓబీసీ ఓట్లు జారిపోవడంతో యూపీలో బీజేపీ సీట్లు 2019తో పోలిస్తే 29 సీట్లు తగ్గాయి. ఈ సీట్ల సంఖ్యతో బీజేపీ మెజారిటీకి దూరంగా ఉండి మిత్రపక్షాల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మిగిల్చిన చేదు అనుభవం నుంచి తేరుకున్న కమలదళం 2027 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించింది. తన రాజకీయ సమీకరణాలను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో జరిగే అన్ని నియామకాల్లోనూ ఓబీసీలకే పట్టం కడుతున్నారు. ఓబీసీలను తమకు అనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ కింది స్థాయి నుంచి కసరత్తు ప్రారంభించింది. జూలై 29న లక్నోలో బీజేపీ ఓబీసీ విభాగం సమావేశం నిర్వహించింది. ఇందులో సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికల నాటికి ఏర్పడిన రాజకీయ వాతావరణాన్ని 2027 వరకు కొనసాగించడమే కాకుండా 2024లో వచ్చిన ఓట్ల శాతాన్ని మరింత పెంచుకునేందుకు ఎస్పీ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకుగా భావించే బ్రాహ్మణ వర్గాన్ని తమవైపు తిప్పుకోవడం కోసం మాతా ప్రసాద్ పాండేను శాసనసభా పక్ష నేతగా నియమించింది. యూపీలో దాదాపు 10 శాతం బ్రాహ్మణ ఓటర్లు ఉన్నారు. వారిలో వీలైనంత ఓటుబ్యాంకును తమవైపు తిప్పుకోవాలని ఎస్పీ చూస్తోంది.

# సినీ వినీలాకాశంలో హాస్యపు హరివిల్లు అల్లు



తెలుగు సినిమాకు దొరికిన అపురూపమైన కళాకారుడు అల్లు రామలింగయ్య. ఆయన నటించే ప్రతిపాత్ర ఆయనకే స్వంతమా అనే రీతితో నటించి నవ్వించిన సాటిలేని మేటి నటుడు అల్లు రామలింగయ్య. నిజానికి హాస్యానికి ఆయన అసలు చిరునామాగా మారారు. అయినా ఏ పాత్రలోకైనా పరకాయప్రవేశం చేసి మెప్పించారు. హాస్యాన్ని పండించారు. ఆకారంతో పనేమి? నవ్వించడమే నా అసలు పని అని నవ్వుకే నడకలు నేర్ప గలిగిన హాస్య నట దిగ్గజం అల్లు. రేలంగి తరువాత 'పద్మశ్రీ' అందుకున్న హాస్యనటుడుగా చరిత్ర సృష్టించారు. హోమియోపతి డాక్టర్‌గా పలు సేవాకార్యక్రమాలు అందించారు. తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా ఎంత బిజీగా వున్నా వైద్య వృత్తిని మాత్రం వదల్లేదు. వీలైనప్పుడు నటీనటులకు కూడా తన వైద్యాన్ని అందించారు. నిర్మాతగా మారి గీతా ఆర్ట్స్ బ్యానర్ స్థాపించి అనేక సూపర్‌హిట్స్ అందించారు. ఆయన నాటి స్వతంత్ర పోరాటంలో భాగస్వామిగా, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. అల్లు రామలింగయ్య (అక్టోబర్ 1, 1922 – జూలై 31, 2004) నటునిగా, వైద్యుడిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, తత్వవేత్త. లోతైన తత్వవేత్తగా, నిర్మాతగా, ఎందరికో మార్గదర్శకుడిగా, గురువుగా విభిన్న సేవలు అందించారు. ఆయన కుమారుడు అల్లు అరవింద్ సినీ నిర్మాతగా, . మెగా స్టార్, చిరంజీవి అల్లుడు, మనమలు చరణ్, అర్జున్, శిరీష్ సినీ పరిశ్రమలో రాణించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో 1922 అక్టోబర్ 1న అల్లు రామలింగయ్య జన్మించారు. పాలకొల్లులో ఉన్న క్షీర రామలింగేశ్వర స్వామి గుర్తుగా తల్లిదండ్రులు రామలింగయ్యని పేరు పెట్టుకున్నారు. అల్లు చదువులో పెద్దగా రాణించ లేదు. ఆకతాయిగా తిరుగుతూ అందరినీ అనుకరిస్తూ నవ్వించేవారు. ఇదే క్రమంతో నాటకాల్లో నటించాలనే ఉత్సాహం పెరిగింది. ఊళ్లోకి ఎవరు నాటకాల వాళ్ళు వచ్చినా వారి వెంటే తిరుగుతూ ఉండేవారు. వాళ్లతో స్నేహం చేయడం, ఏదైనా చిన్న వేషం ఇమ్మని అడగడం నిత్యకృత్యంగా చేసుకున్నారు. ఓ సారి వాళ్ల ఊళ్లో 'భక్త ప్రహ్లాద' నాటకం చూస్తుండగా.. బృహస్పతి వేషం వేస్తున్న పిల్లాడు బాగా చేయడం లేదనిపించి ఇంట్లోంచి బియ్యం దొంగతనం చేసి వాటిని అమ్మి నాటక కాంట్రాక్టరుకు మూడు రూపాయలు ఎదురిచ్చి ఆ వేషం తనే వేసిన తపన ఉన్న కళాకారులు. నాటకానుభవం పెద్దగా లేకున్నా కొద్దిపాటి నటనావగాహనతో తన వేషం మెప్పించారు. అలా మొదలైంది అల్లు నట జీవితం. అల్లు నాటకాల్లో నటిస్తూనే, తన సామాజిక బాధ్యతను గుర్తెరిగి గాంధీజీ పిలుపు నందుకుని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్లారు. జైలులో కూడా తోటివారిని పోగేసుకుని నాటకాలాడే వారు. మరోవైపు అంటరానితనంపై పోరు సలిపారు. అల్లు నాటకాలు చూసిన గరికపాటి రాజారావు చిత్రసీమలో తొలిసారిగా 1952లో పుట్టిల్లు చిత్రంలో కూడు-గుడ్డ శాస్త్రి తరహా పాత్రను అల్లుచే వేయించారు. ఆ తరువాత హెచ్.ఎం.రెడ్డి వద్దంటే డబ్బులో అవకాశం వచ్చింది. పుట్టిల్లు చిత్రం నిర్మాణ కాలంలో తన భార్యా నలుగురు పిల్లలతో మదరాసుకు మకాం మార్చారు. అల్లు తన కుటుంబాన్ని పోషించేందుకు చాలా కష్టాలు పడ్డారు. మరోవైపు హోమియో వైద్యం నేర్చుకున్న అల్లు ఏమాత్రం తీరిక దొరికినా ఉచిత వైద్యసేవ లందించేవారు. ప్రారంభంలో ఎన్నో అవాంతరాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో చిత్రసీమలో నిలద్రొక్కు కున్నారు. అల్లు హాస్యపు జల్లునేకాదు కామెడీ విలనిజాన్ని కూడా రక్తి కట్టించాడు. రామలింగయ్యలో ఉన్న నటుడ్ని అద్భుతంగా వాడుకున్న దర్శకుల్లో విశ్వనాథ్ ఒకరు. మొదట్లో కామెడీ వేషాలే చేసినా నెమ్మదిగా కామెడీ విలనీ కూడా చేయడం ప్రారంభించారు. ఓ జమానాలో విలన్ వెనకాల ఉండే ఓ తరహా గుంటనక్కలాంటి పాత్రలో అల్లు రామలింగయ్య ఎక్కువగా కనిపించేవారు. రామలింగయ్యలో చిన్నతనం నుంచి ఓ మిమిక్రీ కళాకారుడు ఉన్నారు. ఈ కళను ఆయన చాలా పదిలంగా కాపాడు కుంటూనే వచ్చారు. అల్లు రామలింగయ్య నిర్మాతగా గీతా ఆర్ట్స్ బానర్ నెలకొల్పి బంట్రోతు భార్య, దేవుడే దిగివస్తే, బంగారు పతకం చిత్రాలను నిర్మించారు. చాలా కాలం తర్వాత అల్లు 90 దశకంలో డబ్బు భలే జబ్బు చిత్రం తీసారు. ముత్యాల ముగ్గు సినిమా చిత్రీకరణకు ముందు అతను కుమారుడు ఆకస్మికంగా మరణించినా బాధను మనసులో అణుచుకుని షూటింగ్‌లో పాల్గొన్నారు అల్లు. సుమారు 1030 సినిమాల్లో కామెడీ విలనీ, క్యారెక్టర్ పాత్రలు చేసారు. 1116 చిత్రాల్లో నటించాలనే కోరిక అతనుకు తీరలేదు. అల్లు అభినయించిన చాలా పాటలకు బాలు గళం సరిగా సరి పోయింది. మనుషులంతా ఒక్కటే చిత్రంలో ముత్యాలు వస్తావా అడిగిందీ ఇస్తావా అనే పాట అప్పట్లో సూపర్ హిట్. యాభైయేళ్ల పాటు సినిమాల్లో నవ్వుతూ నవ్విస్తూ యావత్ తెలుగు ప్రజానీకాన్ని అలరించిన అల్లును వరించిన సన్మానాలు, గౌరవాలు, అవార్డులు అసంఖ్యాకమైనవి. భారత ప్రభుత్వం 1990లో ' పద్మశ్రీ ' అవార్డుతో గౌరవించింది. రేలంగి తరువాత ' పద్మశ్రీ' అందుకున్న హాస్యనటుడు అల్లునే. 2001 వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత ' రఘుపతి వెంకయ్య ' అవార్డు ఇచ్చింది. పాలకొల్లులో ఆయన విగ్రహం నెలకొల్పారు. 2013లో భారత చలనచిత్ర పరిశ్రమ వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంలో విడుదలయిన 50 తపాలా బిళ్ళలలో ఒకటి అల్లు రామలింగయ్య జ్ఞాపకార్థం విడుదలయింది. పాలకొల్లులో ఆయన విగ్రహం నెలకొల్పారు. అల్లు రామలింగయ్య 2004 జూలై 31 వ తేదీన తన 82 వ ఏట కన్ను మూసారు. మరణించే నాటికి తెలుగు చిత్రసీమలో అల్లు రామలింగయ్యది ప్రత్యేక స్థానం. రేలంగి, రమణారెడ్డి, కుటుంబరావు, బాలకృష్ణ వంటివారి కాలంతో మొదలు ఈతరం హాస్యనటుల వరకూ కొనసాగిన ఏకైక హాస్యనటుడు అల్లునే. ఆమ్యామ్యా.. అప్పుం అప్పుం లాంటి ఊతపదాలు అతను సృష్టించినవే. అల్లు భౌతికంగా లేకపోయినా హాస్య రస ప్రధాన పాత్ర ధారిగా చిరంజీవిగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు..

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ప్రతిజ్ఞా పాలనలో లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధం సింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమర వీరుడు ఉద్దం సింగ్ ఆత్మా ర్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయటపడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపద్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగు బాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోటలో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లులను అక్రమంగా నిర్బంధిం చడాన్ని వ్యతిరేకించడం. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్ల తోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494



## ఘనంగా మద్ది కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మహేశ్వరం, జులై 30 (నినాదం న్యూస్)**

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గా నగర్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మహేశ్వరం మహేశ్వరం తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి. గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అయనా గృహంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వాళ్లకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువ తో ఘనంగా సన్మానిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాషా, సీతా రామరెడ్డి, వెంకట చారి, చైతన్య రెడ్డి, భాస్కర్, ఊరుకొండ రమాదేవి, దీపక్, బి. బాలకృష్ణ, శంకర్ యాదవ్, దయాకర్, ధనరాజ్ గౌడ్, మధుర నగర్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, చంద్రు నాయక్, మహిళ నాయకురాలు సరిత, యాదమ్మ, అనిత, మహిళ సోదరీ సోదరీమణులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం న్యూస్)**

చలో ఢిల్లీ మాదిగల ఏ బి సి డి. వర్గీకరణ కోసం మాదిగ మహా కూటమి ఆధ్వర్యంలో ఆగస్టు 5న ఢిల్లీలో ధర్మదీక్ష చేపట్టనున్నారు. మంగళవారం సుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ఢిల్లీలో ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఎన్ ఎస్ ఆర. రాజు, తలారి చైతన్య, లక్ష్మణరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరతను తీర్చండి

### - కడ అధికారితో కమ్యూనిస్టు పార్టీ నాయకులు



**కొడంగల్ జులై 30 నినాదం న్యూస్**

కోడంగల్ అభివృద్ధి విషయంలో మంగళవారం నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కడ అధికారి వెంకట్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా కొడంగల్ పట్టణానికి అతి దగ్గరలో ఉన్న రేగడిమైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేరని, గత ఎనిమిదేళ్ళుగా అరకొర ఉపాధ్యాయులతో విద్యార్థులు నష్టపోయారనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవిష యంలో చొరవతీసుకుని సరిపడ ఉపాధ్యాయులను నియమించాలని వారు పేర్కొన్నారు. మారుమూల గ్రామమైన ఉప్పర్‌పల్లిలో ప్రాథమిక పాఠశాల మూతపడిందనీ, మూతబడిన ప్రభుత్వ పాఠశాలను పునరుద్ధరించి, విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని కోరారు. కోస్గి బస్సు డిపోకు బస్సుల సంఖ్యను పెంచి, నూతన బస్సులు అందించాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ కార్యదర్శి ఇందనూర్ బషీర్, నియోజకవర్గ కార్యదర్శి ఎండి మహమ్మద్, చౌడాపూర్ శ్రీనివాస్, కొడంగల్ మండల కార్యదర్శి శ్యాంసుందర్, దౌల్తాబాద్ మండల కార్యదర్శి ఎం. రాజు, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎండి రహీం, లక్ష్మప్ప, అంగడిరాయిచూరు రాజు,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికడదాం

### - యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై సాంబయ్య




**కాప్రా / జవహర్ నగర్, జులై 30 నినాదం న్యూస్ :**

మానవ అక్రమ రవాణాను అరికట్టి, ప్రజలకు స్వేచ్ఛాయుత జీవనం అందిద్దామని యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై సాంబయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశ్రమ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాంబయ్య మాట్లాడుతూ మానవ జన్మ గొప్పదని, అంగట్లో అమ్మె వస్తువు కాదనీ, అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరమని అన్నారు. మానవుడు గొప్ప మేధాస్సు కలవాడనీ, కొంత మంది అక్రమ రవాణాదారులు మనషులని బనిసలుగా పనిచేసుకోవడానికి, వ్యభిచార గృహల్లో విటులుగా, అవయవదానం చేస్తూ సులువుగా సొమ్ము చేసుకోవడానికి మానవ అక్రమ రవాణా చేస్తున్నారని, అలాంటివారికి జీవితకాలం శిక్ష పడుతుందని విద్యార్థులకు వివరించారు. చేయి చేయి కలుపుదాం... మానవ అక్రమ రవాణాను అరికడదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ్ ఆర్గనైజేష్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జీవన్, పాఠశాల హెడ్ మాస్టర్ అజమోహినుద్దిన్, ఉపాధ్యాలు రాజేందర్, మల్లికార్జున్ రావు, ఉషారాణి, సౌజన్య, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది కాంతమ్మ, స్వప్న, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పలహార బండి వేడుకలకు కొలన్ గోపాల్ రెడ్డికి ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని యువ నాయకులు కూన భరత్ గౌడ్ మంగళవారం ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కృతజ్ఞతాబి వందనాలు తెలిపారు. ఈ సందర్భంగా పూనా భరత్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించే ఫలహారం బండి ఊరేగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలని గోపాల్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తులసి అశోక్,యువ నాయకులు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై అపోహలకు తావు ఇవ్వొద్దు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**- జిల్లాలో 26,438 రైతు కుటుంబాలకు రూ.262.64 కోట్ల రుణమాఫీ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 30 నినాదం న్యూస్:**

పంట రుణమాఫీపై రైతులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం నాడు రైతు నేస్తం పథకం ద్వారా రెండవ విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాన్ని రైతులు, పిఏసిఎస్ చైర్మన్లు, వ్యవసాయ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రైతులకు ఎలాంటి సందేహం ఉండకూడదు అన్నారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు అర్హులైన లబ్ధిదారులకు రుణమాఫీ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల రుణమాఫీ చేయడంలో భాగంగా మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 46633 మంది లబ్ధిదారులకు 256.26 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రెండవ విడత రుణ మాఫీలో భాగంగా జిల్లాలో 26438 మంది లబ్ధిదారులకు 262.64 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రుణ



మాఫీ అయిన రైతులు కొత్తగా రుణాలు పొందే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పంటలు పండించుకుంటూ వృద్ధిలోకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రైతుల దయవల్లే ప్రజలకు ఎన్నో అవసరాలు తీరుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు రైతుల సమస్యలను తెలుసుకొని నివృత్తి చేసేందుకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**వికారాబాద్ జిల్లాకు రైతు రుణమాఫీ కింద 262.64 కోట్ల నిధులు విడుదల**

వికారాబాద్ జిల్లాలో రైతు నేస్తంలో భాగంగా రెండవ విడత పంట రుణ మాఫీ కింద లక్షా 50 వేల లోపు ఉన్న రుణాలకు గాను 262.64 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. రెండవ విడతలో జిల్లా వ్యాప్తంగా 26438 రైతు కుటుంబాలు లబ్ధి పొందాయి. జిల్లాలోని వికారాబాద్ నియోజక వర్గంలో 7442 మంది లబ్ధిదారులకు 74.95 కోట్లు, తాండూర్ నియోజక వర్గంలో 5376 మంది రైతులకు 52.93 కోట్లు, పరిగి నియోజక వర్గంలో 6166 మంది రైతులకు 62.06 కోట్లు, కొడంగల్ నియోజక వర్గంలోని కొడంగల్ , బొమ్మరస్ పేట్, దౌల్తాబాద్ మండలాలకు సంబంధించి 6057 మంది రైతులకు 61 కోట్ల రుణ మాఫీతో పాటు చేవెళ్ల నియోజకవర్గం లోని నవాబ్ పేట మండలంలోని 1397 మంది లబ్ధిదారులకు 11.7 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగింది. రుణ మాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పిఏసిఎస్ ఛైర్మెన్ లు సత్యనారాయణ, లక్ష్మా రెడ్డి, మొగులయ్య, సంతోష్ రెడ్డి, జయకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# నేల సారం కాపాడుకోవాలి

**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురామి రెడ్డి**



**మహేశ్వరం, జులై 30 (నినాదం న్యూస్)**

మానవ మనుగడకి ప్రధాన ఆధారమైన నేలని రక్షించుకోవలసిన బాధ్యత అందరిపైన ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురామి రెడ్డి అభిప్రాయపడ్డారు. సహజ వనరుల విచక్షణారహిత వాడకాన్ని తగ్గిస్తూ, నేలసారం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. భావితరాలకు కాలుష్యరహిత వనరులను అందిస్తూ, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో నెలకొన్న స్తబ్దతని అధిగమించాలని రఘురామిరెడ్డి సూచించారు. దీర్ఘకాలిక ఎరువుల విధానం, జీవన ఎరువులు, దీర్ఘకాలిక ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ పోషకాలు, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల సిఫార్సు విధానం అంశాలపై పరిశోధనలు సాగిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు, చత్తీస్ ఘడ్ రాష్ట్ర అఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్టుల పరిశోధన ప్రగతిని సమీక్షించడానికి ఉద్దేశించిన సదస్సు ఈరోజు రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యాసంస్థలో ప్రారంభమైంది. ఇది మూడు రోజులపాటు జరగనుంది. రిజిస్ట్రార్ పరిశోధన సంచాలకులు పి. రఘురామి రెడ్డి ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జమ్ములోని షేర్ - ఇ - కాశ్మీర్ (యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ టెక్నాలజీ) వ్యవసాయ విశ్వవిద్యాలయం, మాజీ ఉపకులపతి డాక్టర్ శర్మ చైర్మన్ గా ఏర్పాటైన ఎనిమిది మంది సభ్యుల బృందం భారత మృత్తికా శాస్త్ర సంస్థ, భోపాల్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో ఐదు అఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్టుల సమన్వయకర్తలు డాక్టర్ శ్రీవాత్సవ, డాక్టర్ ఎస్.కె. బెహరా, డాక్టర్ ఆర్ హెచ్ వంజరి, డాక్టర్ మహంతి, డాక్టర్ ఏకే బిశ్వాస్ లతోపాటు దక్షిణ తెలంగాణ మండల సహా పరిశోధనా సంచాలకులు డాక్టర్, ఎం మల్లా రెడ్డి, మృత్తికా ఆరోగ్య యాజమాన్య సంస్థ, రాజేంద్రనగర్ బాధ్యులు డాక్టర్ మాధవి, పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ పవన్ చంద్రా రెడ్డి, డాక్టర్ శంకరయ్య, డాక్టర్ సుకృత్ కుమార్ లు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృత్తికా యాజమాన్య సంస్థ, రాజేంద్రనగర్, దీర్ఘకాలిక ఎరువుల యాజమాన్య విభాగం, వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల రూపొందించిన ప్రచురణల్ని విడుదల చేశారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పాత్లావత్ నరేందర్ నాయక్

**మహేశ్వరం, జులై 30 ( నినాదం న్యూస్)**

ప్రజల సమస్య పరిష్కారానికి అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమ ఫలాన్ని అందించి తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రపంచ దేశాలలో ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ వాసుదేవ్ పూర్ సర్పంచ్ పాత్లావత్ నరేందర్ నాయక్ స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, పుష్పగుచ్ఛం అందజేస్తూ, శాలువతో ఘనంగా సన్మానించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు సభ్యులు పెద్దలు పరిసర ప్రాంతాల్లో పాదయాత్రలో భాగంగా ప్రజలందరికి గుర్తుచేస్తూ తెలంగాణ రాష్ట్రం, కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చదిద్దడమే లక్ష్యంగా, పలు అభివృద్ధి ప్రతి ఒక్కరూ సహకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా దిద్దడంలో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆదేశ మేరకు ప్రజలందరూకి సీఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రజలలో ఉండి ప్రజల సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఉంటానని భరోసా కల్పించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తామని సీఎంకి ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ మైండ్ స్పేస్ ఆధ్వర్యంలో

## ఉచిత నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

**ప్రిన్సిపాల్ తిరుపతయ్య, షేక్ మై మూన్**









**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం న్యూస్)**

నిర్మాణ్, మైండ్‌స్పేస్ సంస్థ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లబ్ధిదారులకు టైలరింగ్, బ్యూటీషియన్ నైపుణ్యాలలో ఉచిత శిక్షణ, ప్లేస్‌మెంట్ కోర్సులను అందిస్తోందని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఎస్‌కెఎంపిఎం ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మై మూన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు, 60 మంది లబ్ధిదారులు ఈ ఉచిత శిక్షణలో చేరారు. శిక్షణ పొందిన వారికి ప్లేస్‌మెంట్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొంతమంది లబ్ధిదారులకు ఇప్పటికే కొన్ని ఇతర కంపెనీలలో ఉద్యోగం పొందారని, శిక్షణ పొందిన వారి విజయాన్ని జరుపుకోవడానికి, తాము 30 చెట్లను నాటి ఉత్సవాలు జరుపుకున్నాం అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా ఆ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దడం, ఎదిగిన వృక్ష సంపదతో స్వచ్ఛమైన ప్రాణవాయువు (ఆక్సిజన్) లభించడంతో పాటు, వాయు కాలుష్యమును తగ్గించి నాణ్యతను మెరుగుపరచడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు సహా కళాశాల మొత్తం చురుకుగా పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య ఎస్ కె ఎం పి ఎం ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మైమూన్‌లకు శిక్షణ పొందిన లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ (నిర్మాన్ మేనేజర్), మంజునాథ్, భీంరావు లబ్ధిదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన



**కొడంగల్ జులై 30 నినాదం న్యూస్**

పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం మహంతి పూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు ఎస్సై రవూఫ్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ పౌరునిగా ప్రతివ్యక్తికి సమాజంలో అనేక బాధ్యతలు ఉంటాయని గుర్తుచేశారు. దేశసమగ్రతను, దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు ప్రతిపౌరుడు కృషిచేయాలని సూచించారు. సమాజంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, ఎలాంటి నేరాలు ఘోరాలు జరిగిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందేందుకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యక్తి తగాదాలకు తావీయకుండా సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలనీ,లేదంటే పోలీసులను ఆశ్రయించాలని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, వంటి తదితరులు కేసులు విషయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పోలీసు బృందం మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు ఊపేక్షించం

**ఇందిరమ్మ చెరువు కబ్జా చేస్తే... ఇబ్బందుల్లోకే ఆక్రమార్కులు**

**బఫర్ జోన్‌లో ఆక్రమ నిర్మాణాలు సహించరాని నేరం**

**సర్కారు భూములకు రక్షణగా కంచెలు వేసి కాపాడుతాం**

**20మంది కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం**

**ప్రభుత్వ భూముల జోలికి వెలితే పీడీయాక్ట్ కేసులు పెడతాం**

**కాప్రా తహశీల్దార్ సుచరితా**

**కాప్రా /జవహర్ నగర్, జులై 30: నినాదం న్యూస్,**

ప్రభుత్వ భూముల్లో ఆక్రమ నిర్మాణాలు ఊపేక్షించబోమని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహశీల్దార్ సుచరితా హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ నగర్ ఇందిరమ్మ చెరువు శిఖంను మట్టితో నింపుతూ ఆక్రమణకు గురిచేస్తున్నారనే సమచారంతో మంగళవారం కాప్రా తహశీల్దార్ సుచరితా సిబ్బంధితో కలిసి ఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుచరితా మాట్లాడుతూ ప్రభుత్వ భూములకు కంచెలు ఏర్పాటు చేసి రక్షిస్తున్నామని, కోర్టు పరిధిలో ఉన్నవాటిని పరిష్కరమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కబ్జాదారులు సర్కారు భూములను ఆక్రమించి పేద ప్రజలకు నోటరీలు చేసి లక్షల్లో అమ్ముతూ ప్రభుత్వ స్థలాలు కొల్లగొట్టాలని చూస్తున్న వారిని వదిలిపెట్టబోమని, పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. కార్పొరేషన్లో ఇప్పటికే 20 మంది కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. అంబేద్కర్ నగర్ ఇందిరమ్మ చెరువును కబ్జా చేయాలని చూస్తున్న ఆక్రమార్కులను వదిలేదేలేదని, చెరువుకు హద్దులు వేసి రక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సిబ్బంది కాశీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన

### - జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణారెడ్డి

**కాప్రా /జవహర్ నగర్, జులై 30: నినాదం న్యూస్,**

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన అందుతుందనీ, కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా విద్యార్థులకు డిజిటల్ పాఠాలు అందిస్తున్నామని జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, దవాఖానాలను జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదనీ హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నైపుణ్యతతో కూడిన విద్యనందిస్తూ, పౌష్టికాహారం అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు సంబవించే ప్రమాదం ఉందనీ, డాక్టర్లు మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, దవాఖానా సిబ్బంది పాల్గొన్నారు.





## చదువుకు మించిన ఆయుధం లేదు

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 30 నినాదం న్యూస్:**
విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధను పెంచుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని, తుపాకి గుండు కంటే కూడా చదువును మించింది మరో ఆయుధం లేదని అది గుర్తించి విద్యార్థులు ఆ దిశగా ముందుకు సాగాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అక్షర చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సత్కరించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే కాలే యాదయ్య, అక్షర చేయుట స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, భీమ్ భారత్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సమాజంలో మార్పు రావాలంటే చదువు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అందుకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ మాటను కలెక్టర్ గుర్తు చేశారు. చదువు లేకపోవడంతోనే కొందరు సమాజంలో తప్పుదారిలో వెళ్తున్నారని సమాజంలో మంచి చెడులను తెలుసుకుని సన్మార్గంలో నడవడానికి చదువు ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ శిఖరాలను అభివృద్ధి పేర్కొన్నారు. అనంతరం 18 మంది బాలబాలికలకు ప్రతిభా పురస్కారాలతో పాటు నగదు బహుమతిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- బోదాసు నరసింహ**



**కుత్బుల్లాపూర్, జులై 30 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ గాలి పచమ్మ బస్తీలో కెపిహెచ్బి ప్రాంతానికి చెందిన సాంఖ్య ఆసుపత్రి యాజమాన్యం పేద ప్రజానీకానికి సౌకర్యవంతంగా ఉపయోగకరంగా ఉండేందుకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంను గాలి పోచమ్మ బస్తి అధ్యక్షులు బోదాస్ నరసింహ సోదరులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించుటకు ముందుకు వచ్చిన సాంఖ్య ఆసుపత్రి యాజమాన్యం ఈ సందర్భంగా అభినందిస్తూ ఉచిత వైద్య శిబిరంను ఉచిత వైద్య శిబిరమును స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్యం కోసం వచ్చిన పలువురికి కావలసిన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, బస్తీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై నిత్యం ఆందోళన

**- వాల్ పోస్టర్ల విడుదల చేసిన ఎస్ఐ రాజారాం**



**కారేపల్లి, జూలై 30 (నినాదం న్యూస్):**
ప్రపంచ వ్యాప్తంగా అనునిత్యం మానవుల అక్రమ రవాణా అంశం నిత్యం ఆందోళనకు గురిచేస్తుందని ఎస్సై రాజారాం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం కైలాస్ సత్యది చిల్డ్రన్ ఫౌండేషన్ (కె ఎస్ సి ఎఫ్) యాక్షన్ ఫర్ ఇంటిగ్రేట్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ మానవ అక్రమాలకు వ్యతిరేకంగా కారేపల్లి హైస్కూల్లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కారేపల్లి ఎస్సై రాజారాం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. మహిళలు, బాలికలను లక్ష్యంగా చేసుకొని వివిధ రూపాల్లో అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సామాజిక మధ్యమాలు ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ చాట్ రూపంలో తదితరాల్లో మన వ్యక్తిగత వివరాలను పొందని, అలాగే చేసినట్లయితే అక్రమ రవాణాదారులను మనము ఒక అవకాశం ఇచ్చిన లేనని తెలిపారు. మానవ అక్రమ రవాణాపై అవగాహన పెంచుతూ బాధితులను హక్కులను ప్రోత్సహించేందుకు రక్షించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 100, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ 1098, 122 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కైలాస సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ కె ఎస్ సి ఎఫ్, హై స్కూల్ హెచ్ఎం కే. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్, (ఏ ఐ డి) కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ భానోత్ రవిచంద్ర, రవీందర్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలు సందర్శన



**ఇల్లందు,జూలై30(నినాదం న్యూస్):**
ఇల్లందు సబ్ జైలును మంగళవారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సందర్శిం చారు. రికార్డులను తనిఖీ చేసి ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సందర్భంగా వ్యాధుల బారిన పడకుండా పరిశుభ్రత పాటించా లని, ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామన్నారు.సబ్ జైల్ సూపరింటెండెంట్ ఎన్.చంద్రశేఖర్,హెడ్ వార్డెన్ సిహెచ్ భుజరంగ రాజు,న్యాయవాదులు ఉమామహేశ్వరరావు,కీర్తి కార్తిక్,సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**మెదక్ ప్రతినిధి జులై 30 ( నినాదం న్యూస్)**
స్థానిక క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హవేలీ గణపురం మండలంకు సంబంధించిన 53 చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఆడబిడ్డకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, అన్ని పథకాలు ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కరు శ్రీనివాస్, శేరి మహేందర్ రెడ్డి, పరశురాంగౌడ్, మొండి పద్మారావు, మంజుల,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ రుణమాఫీ జరగాలి

**- జిల్లా కలెక్టర్ ముజముల్లా ఖాన్**




**ఖమ్మం, జూలై 30, ( నినాదం న్యూస్):**
రూ.లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుతలలో కలిపి మన జిల్లాలో మొత్తం 91 వేల 973 మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 57 వేల 857 మంది రైతులలో దాదాపు 51 వేలకు పైగా రైతులకు రూ. 258 కోట్ల 25 లక్షల 75 వేల 451 ల మొత్తం రైతుల ఖాతాలలో జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ అన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 34 వేల 116 మంది రైతులకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేసుకొని, పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశమై వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు, క్రొత్త ప్రయత్నాలు చేయాలన్నారు. రైతు వేదికలలో టాయిలెట్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు తదితర అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. కలెక్టరేట్ ప్రవేశం వద్ద రైతు కుటుంబం, వ్యవసాయ భావనతో పెయింటింగ్ లు వేయించినట్లు, రైతులు, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత ను దృష్టిలో పెట్టుకొని ఇట్టి పెయింటింగ్ లు వేయించినట్లు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సంబంధ, రైతు అభివృద్ధి, సంక్షేమానికి వ్యవసాయ అధికారులు చేపట్టే చర్యలకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వర రావు, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, బ్యాంకర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా ? : సిఐటియు



**కారేపల్లి, జూలై 30 (నినాదం న్యూస్):**
తమ సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు హైదరాబాదు వెళుతున్న ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు సింగరేణి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్మికులను కారేపల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంతో పోలీస్ స్టేషన్ లోనే ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ.. గత పది నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు లేవని గత సమ్మె కాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు జరపలేదని వీటితో పాటుగా గ్రామపంచాయతీ కార్మికులు అడుగుతున్న పర్మినెంట్ చేయలేదని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయలేదని కనీస వేతనం అమలు చేయలేదని, వీటన్నింటి సమస్యల పరిష్కారం ఈ బడ్జెట్ సమావేశాల్లో చూపాలని కోరుతూ వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను అర్ధరాత్రి అరెస్టు చేయడం దుర్మార్గమని ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఆశ వర్కర్లు ఎన్నికలకు ముందు సమ్మె చేశారని ఈ సమ్మె సందర్భంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వీటితో పాటుగా సమ్మె టెంట్ల వద్దకు వచ్చి కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయారని, మరిచిపోవడమే కాకుండా ఆశ వర్కర్స్ ని వదిలించుకునే విధంగా పదో తరగతి పాస్ మరియు ఎగ్జామ్ రూపంలో గత పాతిక ముప్పై సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశలను ఒక్క కలం పోటుతో తొలగించాలని చూస్తున్నారని ఆశ వర్కర్స్ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, నినాదాలతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా సమస్యలు పరిష్కరించవలసిన ప్రభుత్వం మహిళలు అని చూడకుండా పోలీసుల చేత ఫోన్లతో బెదిరించడం ఇంటికెళ్లి భయపెట్టడం వంటివి చేశారని ఇది ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి వ్యతిరేకమని ప్రజాపాలన అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి కార్మికుల పట్ల స్కీమ్ వర్కర్ల పట్ల వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమని ప్రభుత్వం కార్మికుల పట్ల ఇలానే వ్యవహరిస్తే గత ప్రభుత్వం ఎదుర్కొన్న ప్రజా వ్యతిరేకతనే ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ బడ్జెట్ సమావేశాల్లో కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో కార్మికులు పోరాటాలను ఉధృతం చేస్తారని హెచ్చరించారు. ఈ ఆందోళనలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధా, మండల అధ్యక్ష కార్యదర్శులు జంగా కళ్యాణి, వాంకుడోత్ కమల, సుజాత, మేదరి కుమారి, బుచ్చమ్మ, కృష్ణమ్మ ,సావిత్రి ,దేవి, గంలి మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే హుస్సేన్,ఎస్ నాగేశ్వరరావు, బోల కొమరయ్య, గౌతం, బాల బోయిన ఎంకన్న, గుగులోతు శ్రీను ,ఆధార్ల శీను, ఉమా, నాగరాజు, హరియ, హేమ్చంద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బెల్లం, పటిక పట్టివేత



**ఇల్లందు,జూలై30(నినాదం న్యూస్):**
అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లంను పోలీసులు పట్టుకున్నారు. నలుగురు వ్యక్తులు కలిసి డిసిఎంలో నల్ల బెల్లం,పటిక తరలిస్తుండగా పట్టుబడిన సంఘటన టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద మంగళవారం జరిగింది. ఎక్సైజ్ శాఖ ఎస్‌హెచ్ఓ తెలిపిన వివరాల ప్రకారం..ఎక్సైజ్ శాఖ రూట్ వాచ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంతో కనిపించిన నలుగురు వ్యక్తులను విచారించగా నాటు సారా తయారు చేయడానికి 8టన్నుల నల్లబెల్లం,1.5క్వింటాల పటిక,40 లీటర్ల నాటు సారాను తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో డీసీఎంతో పాటు పై సరుకులు స్వాధీనం చేసుకొని, నిందితుల పై చట్ట పరమైన కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.కాకినాడ నుండి కొత్తగూడెం మీదుగా వయా టేకులపల్లి ఇల్లందు మహబూబాబాద్ వరకు వీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ తనిఖీలలో సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీపై సంబురాలు

**- రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : రామనరసయ్య**





**ఆళ్లపల్లి జూలై 30 నినాదం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ పథకం అమలుపై మండల పరిధిలోని మర్కోడు బొడ్రాయి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి బొడ్రాయి సెంటర్లో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నర్సయ్య, పడిగ సమ్మయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుబడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి వెంకన్న, గొగ్గెల శ్రీను, భద్రం, చంద్రం, సుతారి కృష్ణ, ప్రభాకర్, రామారావు, భరత్, బూర్ణ రవి, ఇందు కుమార్, అశోక్, సంతోష్, చిరంజీవి, వెంకన్న, రమేష్,కొమరం వెంకన్న, ఉపసర్పంచ్ కుర్రకమల, సునీత, గౌరమ్మ, ప్రముఖ వ్యాపారస్తులు తాళ్లపల్లి రామ్మూర్తి, కాంగ్రెస్ శ్రేణులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులను రుణ విముక్తి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి జులై 30 ( నినాదం న్యూస్)**
రైతులను రుణ విముక్తి చేసేందుకు రుణమాఫీ చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రైతులకు రుణమాఫీ నిధులు విడుదలలో భాగంగా రెండో విడత లక్ష యాభై వేల లోపు పంట రుణం కలిగిన రైతులకు నిధుల విడుదల కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ నందు పంపిణీ కార్యక్రమం ప్రారంభించబడింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమం సమీకృత కలెక్టర్ భవన సముదాయం మీటింగ్ హాల్ నందు రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం రైతుకు సరైన సమయంలో రుణమాఫీ చేయడం ద్వారా తన పెట్టుబడి ఖర్చులకు ఎరువులు పురుగుమందుల అవసరాలకు రుణమాఫీ నిధులు పనికి వస్తాయని అన్నారు. రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతులకు కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తాయని ఇప్పటివరకు మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 47,968 మంది రైతులకు 238.81 కోట్లు నిధులు జమ కావడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదు విభాగాలు ఏర్పాటు చేయడమైందని అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా తమకు రుణమాఫీ సంబంధించిన సందేహాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అదేవిధంగా రుణమాఫీ జరిగిన రైతుల ఖాతాలను రెన్యూవల్ చేసి రైతులకు కావాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు. రుణమాఫీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు మరియు బ్యాంకు అధికారులకు మధ్య సమన్వయపరదాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ జిల్లా సహకార శాఖ అధికారి కరుణ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మూర్తి , జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు అదనపు వ్యవసాయ సహాయ సంచలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఇల్లందు డిఎస్పీ

**ఆళ్లపల్లి జూలై 30 నినాదం న్యూస్**
మండల పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఇల్లందు డిఎస్పి చంద్రబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణంగా పరిశీలించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై రతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందించాలి : కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి ప్రతినిధి, జూలై 30 (నినాదం న్యూస్) :**
జిల్లా పరిధిలోని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగాణంలో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు నేస్తం వేదిక నుండి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ 2024 రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతుల ఆధ్వర్యంలో రుణమాఫీ 2024 రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకోసం నిర్వహించిన ఈ మహోత్తరమైన పండుగగా రైతులు చేసుకుంటున్నారని అన్నారు. మొదటి, రెండవ విడత రుణామాఫీ వల్ల రైతులందరూ బ్యాంకుల్లో రుణాలు మాఫీ కావడంతో ఒక్క పండుగ మాదిరిగా రైతాంగం భావిస్తుందన్నారు. జిల్లాలో మొదటి విడత గా సుమారు 49,700 రైతులకు గాను 258.18 కోట్ల రూపాయలు కేటాయించగా, రెండవ విడతగా సుమారు 22,915 రైతులకు గాను 218.12 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ఇప్పటి వరకు దాదాపుగా సుమారు 72, 615 మంది రైతులకు 476.30 కోట్ల రూపాయలు రుణమాఫీ పథకం ద్వారా ప్రభుత్వం జిల్లాకు వెచ్చించిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన రుణమాఫీలో టెక్నికల్ పరంగా ఏదైన రైతుకు రుణమాఫీ అందకపోతే వ్యవసాయ అధికారులు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణమాఫీ అందని రైతులకు అందకపోవడానికి గల కారణాలు తెలుసుకోవడానికి ఆధార్ కార్డ్ తో మండలాల్లో వ్యవసాయ అధికారుల వద్ద తెలుసుకోవచ్చన్నారు. అంతే కాకుండా జిల్లా స్థాయిలో, మండల వ్యవసాయ శాఖ స్థాయిలో రైతులకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు గ్రీవెన్స్ లో 11 వందల దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత అధికారులు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నారని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని అర్హులైన ప్రతి రైతుకు రుణం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంక్ అధికారులనుద్దేశించి మాట్లడుతూ జిల్లాలో లక్షలోపు, లక్ష నుండి లక్ష 50 వేల వరకు రుణమాఫీ అర్హులుగా ఉన్న రైతులకు తిరిగి మళ్ళీ పంట రుణాలు ఇచ్చే విధంగా సహకరించాలని బ్యాంక్ అధికారులకు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న రుణమాఫీ కార్యక్రమంలో రైతులకు రుణాలు ఇచ్చే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటి వరకు మాఫీ అయిన రుణాలతో పాటు కాకుండా కొత్తగా కూడా రైతులకు రుణాలు అందించే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో బాగంగా లబ్దిదారులకు రుణమాఫీ చెక్కులను కలెక్టర్ పంపింణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ లు, డైరెక్టర్లు, రైతు సంఘాల అద్యక్షులు, రైతులు, బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా 'అంతర్యామి'

**కేసముద్రం జూలై 30 (నినాదం న్యూస్)**
ఇటీవల కేసముద్రం (వి) గ్రామానికి చెందిన దేశబోయిన నర్సయ్య మరియు గంగాపురం సోమక్క మరణించగా అంతర్యామి సేవ ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబరాలకు మేమున్నం అనే మనోధైర్యం కలిగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని నిర్వాహకులు తెలిపారు. ఇందులోని సభ్యులు అందరు స్వచ్ఛందంగా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ముందుకు వచ్చి గ్రామంలో ఇలాంటి సుహృద్భావ వాతావరణం నెలకొల్పినందుకు గ్రామస్థులు అంతర్యామిని ప్రశంశిస్తున్నారు.

## యువత రాజకీయాల్లో రాణించాలిలి

**- యువత అభ్యున్నతికి కృషి చేస్తా**
**- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన తేజావత్ అఖిల్ నాయక్**

**డోర్నకల్ /మరిపెడ జులై 30(నినాదం న్యూస్ )**



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో యువత రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు కల్పిస్తున్నాయి.మరిపెడ మండలం మూలమరితండ గ్రామపంచాయతీ నివాసి అఖిల్ నాయక్ తేజావత్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం ఎన్నికల్లో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారు. కావున రానున్న కాలంలో యువత భవితకు యువ గళ్లాన్ని మండల స్థాయిలో వినిపించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కృషి చేస్తానని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే సహకారం ఆశీస్సులతో ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు మరిపెడ మండలంలో ఉన్న అన్ని తండా, గ్రామాల్లో ఉన్న యువతి,యువకులు ఆన్లైన్ ఓటింగ్ లో పాల్గొని మద్దతు తెలియజేసి గెలిపించాలని కోరారు.

## యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష బరిలో అల్లం గణేష్

**కేసముద్రం న్యూస్ 30 (నినాదం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ యూత్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి కేసముద్రం పట్టణానికి చెందిన అల్లం గణేష్ పోటీ చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం గణేష్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించినట్లయితే అందరికీ అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గణేష్ అన్నారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా చూడాలని కోరారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**

**కోదాడ,జూలై 30 (నినాదం న్యూస్):**
ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద లైట్ మోటార్ అసోసియేషన్ సభ్యులతో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్ట రిత్య నేరమని హెవీ లైసెన్స్ కానీ బ్యాడ్జి కలిగి ఉన్న డ్రైవర్లు మాత్రమే డ్రైవింగ్ చేయాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని రాత్రి వేళ డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు తగినంత విరామం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రమాదాలు జరగకుండాప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కొంగల వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ ఎరగని రామయ్య, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ అభివృద్ధి

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య**




**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 30 (నినాదం న్యూస్)**
భారతీయ కమ్యూనిస్టు మార్క్ స్ట్ పార్టీ (సిపిఎం) పార్టీ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గ్రేటర్ వరంగల్ ఉరుసు గుట్ట సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సింగారపు బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర నాయకులు జి నాగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారానికి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసి పేద ప్రజల సంపదను దోచి కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందని ఆయన అన్నారు.దాంతోపాటు ప్రజలకు ఉచితంగా అందించవలసిన విద్య, వైద్యం కార్పోరేట్ బడా బాబులకు కట్టబెట్టి కమిషన్లకు కకృతి పడి ఇవ్వడం జరుగుతుందని, అంతే కాకుండా కార్మిక చట్టాలు కుదించి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి రైల్వే, విమానశ్రయం, ఓడరేవులు, మొత్తం ప్రైవేటు పరం చేస్తుందని, మొన్న జరిగిన ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 400 సీట్లు వస్తాయని మాటలు చెప్పిన మోడీ కేవలం మిత్రపక్షాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే పరిస్థితి బిజెపి ప్రభుత్వానికి ఏర్పడిందని, అయినా ఈ ప్రభుత్వం మళ్లీ కులమతల పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా, వైద్యం, వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ, సంక్షేమ పథకాలకు, నిధులు తగ్గించి కార్పొరేట్ వ్యవస్థకు లాభం చేకూరేలా బిజెపి ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందని, రాబోయే కాలంలో ఈ బీజేపీ ప్రభుత్వం ద్వారా ప్రజల మీద అనేక భారాలు పడబోతున్నాయని, ఈ దుర్మార్గపు పాలనను వ్యతిరేకించడానికి ప్రజలు మేధావులు ఈ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కంకణ బదులు కావాలని ప్రజా ఉద్యమాలను విస్తృతంగా నిర్మించి ముందుకు పోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, నలిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

**నూతనకల్ జూలై 30 నినాదం న్యూస్**



అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాల సంబంధించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు యువతకు పి.డి.ఎ.స్.యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మంగళవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో 7.3% నిధులు మాత్రమే కేటాయించాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఉద్యోగాల ఖాళీలపై అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలని విద్యాశాఖ మంత్రిని,విసి లను నియమించాలని ప్రభుత్వం వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అంటువ్యాధులు విష జ్వరాల పై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పోలీస్ సిబ్బంది ప్రజల ఫిర్యాదులపై స్పందించాలి

**– జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 30 నినాదం న్యూస్**



పోలీస్ సిబ్బంది డయల్ 100, 112 నంబర్లకు బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి మంగళవారం డయల్ 100, 112 కాల్స్‌పై స్పందన, జిల్లా అధికారులు, సిబ్బంది పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఫోన్ కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో విజుబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని చెప్పారు. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ఎస్‌హెచ్‌ఓలు తప్పనిసరిగా సందర్శించాలని ఎస్పి ఆదేశించారు. కాల్స్ వచ్చిన తర్వాత బాధితులను చేరుకునే సమయం తగ్గేలా సమర్థవంతంగా పనిచేయాలని, తొందరగా సంఘటనా స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుందని ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు.

# జీపీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల అరెస్టు

**– అరెస్టులను ఖండించిన జిల్లా, మండల అధ్యక్షులు పల్లె రామన్న, కోరే సంతోష్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 30 (నినాదం న్యూస్)**



తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ ధర్నాకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నాకు వెళ్లే క్రమంలో ముందస్తుగా యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న, పరకాల మండల అధ్యక్షులు కోరే సంతోష్‌లను పోలీసులు అరెస్టు చేయడాన్ని సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.అరెస్టు చేసిన యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్నను కోరే సంతోష్ లను బేషరతుగా విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కోరుతూ హైదరాబాదులో ధర్నా తల పెడితే యూనియన్ నాయకులను అర్ధరాత్రి రెండు గంటలకు ఇంటి వద్ద అరెస్టు చేసి పరకాల పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని హనుమకొండ సీఐటీయూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచాలని, హక్కుల కోసం పోరాడే కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగా లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించి పదేపదే చెబుతుందని, ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు, మాట్లాడే హక్కు, సమస్యలపై తమ అసంతృప్తిని తెలిపే హక్కు ప్రజలకు, కార్మికులకు ఉంటుందని, దీన్ని ఈ విధంగా నిర్బంధంచడం, కార్మిక చట్టాలను అణచివేయాలని చూస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పల్లె రామన్న, మండల అధ్యక్షులు కోరే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# విధులలో నిర్లక్ష్యం వహించవద్దు కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ

**కోదాడ,జూలై 30 (నినాదం న్యూస్):**
విధులలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం తాసిల్దార్ కార్యాలయంను ఆర్డీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు చేస్తున్న రుణమాఫీ పై కార్యాలయ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంత గిరి ఎమ్మార్వో హిమబిందుకు తగు సూచనలు చేశారు. ప్రజా ప్రతినిధులు ,అధికారుల సమన్వయంతో ముందుకు కొనసాగాలని, నిబంధనల ప్రకారం ప్రజలకు వేగవంతంగా పనులు చేయాలని కోరారు. వారి వెంట డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ ఉన్నారు.



# అప్పు తెచ్చి వైద్యం చేయించిన బతకలే...

**- డెంగ్యూ జ్వరంతో మహిళ మృతి**
**- రెక్క ఆడితే కానీ డొక్క ఆడని కుటుంబం**
**- అనంతగిరి మండలం వెంకట్రాపురంలో జరిగిన ఘటన**
**- కన్నీరుగా మున్నీరుగా పిలిపిస్తున్న కుటుంబ సభ్యులు**





**కోదాడ,జూలై 30 (నినాదం న్యూస్):**
అప్పులు తెచ్చి తన భార్యను బతికించుకుందాం అనుకున్నా దేవుడు మాత్రం కరుణించలే. పెండ్లై 10 నెలల్లో కూడా గడవకముందే దేవుడు ఆ జంటను విడదీశాడు. కండ్ల ముందే భార్య విగత జీవి లాగా పడి ఉండడంతో భర్త, వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వివరాల్లో వెళితే అనంతగిరి మండలం వెంకట్రామాపురంలో నివాసముంటున్న పరె వీరబాబు అదే గ్రామానికి చెందిన రేవెల్ల సాయి తేజను వివాహమాడాడు. పెండ్లి అయ్యి 10 నెలలకు కావస్తుంది. పొట్టకూటి కోసమని చెప్పి నిజామాబాద్ జిల్లాలో కూలీపనులు కోసం గత 20 రోజుల క్రితం వెళ్లారు. అక్కడ సాయి తేజకు జ్వరంగా ఉండడంతో తిరిగి తమ గ్రామం వెంకట్రాపురంకు వచ్చారు. కానీ జ్వరం తగ్గకపోవడంతో ఈనెల 23వ తారీఖున కోదాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స చేయించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు డెంగ్యూ గా నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రి ఇండోస్ కు తరలించారు అక్కడ కూడా పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రి వెలినియస్ తరలించారు. తన భార్య బతకాలని తనకు ఉన్న ఇల్లు తాకట్టుపెట్టి 7 లక్షల రూపాయల వరకు అప్పు తీసుకువచ్చి వైద్యం చేయించాడు. కానీ చివరకు ఈనెల 28వ తారీఖున సాయి తేజ మరణించింది. అందనికాడికి దోచుకున్న ప్రైవేట్ ఆస్పత్రులు తిరిగి తన భార్యను శవంగా అప్పజెప్పడంతో భర్త కన్నీరు మున్నీరుగా విలపించాడు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్లక్ష్యం కారణం గానే తన భార్య చనిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనలాగా మరి ఎవరికి జరగకూడదని దయచేసి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదోడికి వైద్యం అందించాలని వీరబాబు సోషల్ మీడియా వేదికగా వేడుకున్నాడు.

## కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదు

**- రుణమాఫీతో అనేక కుటుంబాలకు మేలు**
**- కాంగ్రెస్ మరోసారి రైతు ప్రభుత్వం అని నిరూపించింది**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి**



**కోదాడ,జూలై 30 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తూ మరోసారి కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులందరికీ గడువులోగా ఏకకాలంలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని తీసుకుర్ణ నిర్ణయం హర్షణీయమని ఆయన అభివర్ణించారు. రుణమాఫీతో నియోజకవర్గంలో చాలా కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదన్నారు. గతంలో కూడా ఒకేసారి రుణమాణీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుంతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తున్నట్లుగా స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైతులు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు.

**కార్మిక వర్గ హక్కులకై, కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకంగా**

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**- దాసరి రమేష్ తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకుడు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 30 నినాదం న్యూస్**



భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ అసంఘటీత కార్మిక సంఘాల సమాఖ్య కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆగష్టు 4వ తారీకు వరంగల్‌లో కార్మిక వర్గ హక్కులకై కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు నిర్వహి ంచబడుతుంది. ఈ సదస్సును కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆటో కార్మికులకు రమేష్ పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లలను రద్దు చేయాలనీ ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ రంగాలలో పని చేస్తున్నా ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పని చేస్తున్న అవుట్ సోర్సంగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి ఇప్పుడు ఉన్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి. భూపాలపల్లి ఆటో స్టాండ్ యూనియన్ కార్యదర్శి ఎస్ రాజకుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి వాళ్ళని ఆదుకోవాలని ఇంకా మన దేశంలో 44 కోట్ల అసంఘటిత కార్మికులు తెలంగాణలో కోటి 50 లక్షల మంది కార్మికుల కోసం అసంఘటిత రంగాన్ని సమగ్రమైన చట్టం తీసుకురావాలని ఆగష్టు 4వ తారీకు జరిగే సదస్సును విజయవంతం చేయాలనీ కరపత్ర ఆవిష్కరణ చేశారు. అసంఘటిత కార్మిక సంఘం భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బాపు మాట్లాడుతూ నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పచేస్తున్న సెక్యూరిటీ గార్డ్, శనిటేషన్, పేషంట్ కేర్ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ కార్మికులు ఎం మల్లేష్ శ్రావణ్ రాజకుమార్ కృష్ణ రవితేజ శ్రీకాంత్ స్వామి చాంద్ పాషా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మిషన్ పరివర్తన్

**చింతపల్లి, జూలై 30(నినాదం న్యూస్)**
నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై యాదయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు,గంజాయి తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి దుష్పరిణామాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.తల్లితండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు ? ఎక్కడ తిరుగుతున్నారనే విషయాలపై శ్రద్ధ చూపాలని సూచించారు. మండల పరిధిలో ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## కేసముద్రం డిప్యూటీ తహశీల్దార్‌గా ఎర్రయ్య

**కేసముద్రం, జూలై 30, (నినాదం న్యూస్)**



కేసముద్రం మండల డిప్యూటీ తహశీల్దార్‌గా ఎర్రయ్య మంగళవారం ఇక్కడ భాద్యతలు చేపట్టారు. యెర్రయ్య ఖమ్మం నుండి కేసముద్రం భదిలి అయ్యారు. ఇక్కడ పనిచేసిన డి టీ కారం. రాములు మహబూబాబాద్‌కు బదిలీపై వెళ్ళారు.

## పెండింగ్ డిఏ, పిఆర్సి ప్రకటించాలి



**నూతనకల్ జూలై 30 నినాదం న్యూస్**
మండల శాఖ తపస్ ఆధ్వర్యంలో తాళ్లసింగారం,నూతనకల్, ఎర్రపాహడ్ ,పెదనేమిల, ప్రాథమిక ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సభ్యత్వం నమోదు చేశారు. జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటిస్తూ రెండవ పిఆర్సి కమిషన్ నివేదికను 50 శాతం పిట్మేంట్తో పిఆర్సిని 2023 జూలై నుంచి అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు. కేంద్ర ప్రభుత్వ మాదిరిగానే మహిళ ఉపాధ్యాయులకి రెండు సంవత్సరాల శిశు సంరక్షణ సెలవు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్,అటేండర్లను నియమించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల దేవరాజ్, జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సంతోష్, శ్రీదేవి,స్వాతి, వెంకటేశ్వర్లు, లక్ష్మీ, ప్రశాంతి, బిక్షం, మధుసూదన్ రెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ ఉండకుండా చేయాలి : కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 30 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40 వ డివిజన్ కరిమబాదు డివిజన్లోని ఖాళీ స్థలాలు కలిగి ఉన్న యజమానులు తమ తమ ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవలసినదిగా 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరినారు. ఇటీవల కురిసిన వర్షం వలన డివిజన్లోని ముకుంద కాలనీలో ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండటం వలన దోమలు తమకు హాని చేకూరుతుందని, ఆ కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉన్నచోట్ల కార్పొరేటర్ మరుపల్ల రవి ఆయిల్ బాల్స్ వేసినారు. ఇంటిలో గాని పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా వెంటనే పారపోయాలని, ఆ ప్రాంత ప్రజలను కోరినారు. నేటి రోజులలో వివిధ అంటూ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యం తో ఆస్పత్రి పాలవుతున్నారని ఆయన అన్నారు. త్వర లోనే స్లమ్ ఏరియాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉల్లి కవిత, ముత్తినేని రజిత, బానోతు విజయ్, బాలాజీ, జవాన్ ప్రశాంత్, మలేరియా సిబ్బంది ప్రదీప్, కిరణ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**- ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుండు సురేష్**




**కోదాడ,జూలై 30 (నినాదం న్యూస్):**
గ్రామపంచాయతీ సిబ్బంది కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘం నాయకులను ,గ్రామపంచాయతీ సిబ్బందిని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఉద్యోగుల సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు గుండు సురేష్ అన్నారు. అనంతగిరి పోలీసులు మంగళవారం డివిజన్ అధ్యక్షులు సురేష్ తో పాటు సిబ్బందిని ముందస్తుగా అరెస్టు చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు గత కొంతకాలంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా కార్మికులు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు.

# రెండో విడత పంట రుణమాఫీ నిధులు విడుదల

**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 30 (నినాదం న్యూస్) :**
రెండవ విడత పంట రుణ మాఫీ సందర్భంగా వనపర్తి జిల్లాలో 16527 రైతు కుటుంబాలకు రూ. 154.58 కోట్ల నిధులు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ లో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి హైదారాబాద్ లో రెండవ విడతగా 6.30 లక్షల రైతు కుటుంబాలకు రూ. 6198 కోట్లు రుణమాఫీ ప్రకటించగా వనపర్తి జిల్లా రైతులకు జిల్లా కలెక్టర్ రుణమాఫీ నిధులు విడుదల చేసారు. ఐ .డి. ఒ.సి. సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, బ్యాంకర్లు హాజరయ్యారు. హైదారాబాద్ లో ముఖ్యమంత్రి రెండవ విడత రుణమాఫి కార్యక్రమాన్ని ఐ.డి. ఒ.సి లో ఏర్పాటుచేసిన పెద్ద టి,వి తెరల పై వీక్షించారు. ముఖ్యమంత్రి ప్రకటన అనంతరం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లాలోని 16527 మంది రైతు కుటుంబాలకు రూ. 154.58 కోట్ల నిధులు రుణ మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత రుణమాఫీలో లక్ష రూపాయల వరకు జరిగిన రుణమాఫీ జిల్లాలోని





27,066 మంది రైతు కుటుంబాలకు రూ. 145.55 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొదటివిడతలో వివిధ కారణాల వల్ల 1140 మంది రైతులకు రుణమాఫీ జరగలేదు అన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరించుకొని వారి ఖాతాల్లో సైతం రుణమాఫీ జమ చేయడం జరుగుతుంది అన్నారు.

### కంట్రోల్ రూమ్ ఏర్పాటు...

రెండవ విడతలో సైతం ఆధార్ కార్డులో పేరుకు బ్యాంకు లో ఉన్న పేరుకు తేడా ఉండటం లేదా అకౌంట్ నెంబరు సరిగ్గా రాయకపోవడం వంటి చిన్న చిన్న సమస్యల వల్ల ఎవరికైనా రుణమాఫీ రాని పక్షంలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08545-220351 లేదా 08545-233525 కు ఫోన్ చేయవచ్చు అని తెలియజేశారు. ఇప్పుడు విడుదల చేసిన నిధులను రైతుల ఖాతాకు త్వరగా జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను సూచించారు ఇంత పెద్దమొత్తంలో జరుగుచున్న రుణ మాఫీ కార్యక్రమాన్ని రైతులు అందరూ ఒకచోట గుమికూడి సంబరాలు చేసుకునే విధంగా జిల్లాలోని రైతు వేదికల్లో టి.వి తెరలు ఏర్పాటు చేశారు. ఉదయాన్నే జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండలంలోసి మణిగిల్ల గ్రామ శివారులో జరుగుచున్న క్రాప్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పెద్దమందడి, నాగవరం రైతివేదికల్లో రుణమాఫీ కార్యక్రమాన్ని రైతులు వీక్షించేందుకు ఏర్పాటు చేసిన టి వి తెరల ఏర్పాట్లు పరిశీలించారు. రైతులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఒకేసారి ఇంత భారీస్థాయిలో రుణమాఫీ జరగటంతో వనపర్తి జిల్లా రైతు కుటుంబాల ఇళ్ళల్లో పండగ వాతావరణం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మెంచు నగేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, ప్యాక్స్ చైర్మన్లు, బ్యాంకర్లు, మండల వ్యవసాయ అధికారులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తిర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి నిధులు ఇవ్వండి

### -సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్నా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఛాంబర్ లో రేవంత్ రెడ్డి ని కలిసి అర్బన్ నియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అర్బన్ లో రోడ్స్, డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉన్నాయని నగరంలో తాగునిటీ సమస్య స్టాంవాటర్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర అంశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. ఎస్ డీఎఫ్ ఫండ్ కింద పది కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. దీంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## కల్లుపాక ఎదురుగా ఉన్న పాఠశాల అనుమతులు రద్దు చేయాలి

### -డిఈవోకు ఫిర్యాదు చేసిన ఎఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జ్వాల



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం న్యూస్) :**
నగరంలోని దుబ్బ ప్రాంతానికి సమీపంలో కల్లుపాక ఎదురుగా ఏర్పాటు చేసిన గిర్వానీస్కూల్ పాఠశాల అనుమతులు రద్దు చేయాలని ఎఐఎస్ ఏ జిల్లా కార్యదర్శి జ్వాల మంగళవారం డిఈవో కు కలిసి ఫిర్యాదు చేశారు. విద్యాసంస్థలకు స్కూల్ ముందర కల్లుపాక ఉన్నదని స్కూల్లో చదివే విద్యార్థినిలకు రక్షణ కరువవుతుందని పది రోజుల క్రిందట మండల విద్యాశాఖ అధికారి రామారావు కి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికే ఎంతో జాగ్రత్తలు తీసున్నపటికిని ఏదో ఒక అమ్మాయి ల మీద దాడులు జరుగుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో కల్లుపాక ఎదురుగా ఉన్న స్కూల్ కి ఇచ్చిన పర్మిషన్ నీ వెంటనే రద్దు చేసి , వేరే చోట పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పరిసర ప్రాంతాలు కూడా ప్రభావాన్ని చూపుతాయని కాబట్టి ఆ కల్లుపాక ఎదురుగా పరిమిషన్ క్యాన్సిల్ చేసి మరీ చోటైన ఇవ్వాలని లేనిపక్షంలో ఆ యొక్క గిర్వని స్కూల్ నుంచి కల్లుపాక ముందర నుంచి తీసివేసే వరకు ఉద్యమాలు ఆపమని ఆమె అన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని కనీసం జిల్లా విద్యాశాఖ అధికారి ఆ స్కూల్ కి వేరే చోట పర్మిషన్ ఇవ్వాలని కల్లుపాక ముందర నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. జిల్లా అధ్యక్షురాలు మేఘన పాల్గొన్నారు.

## ఘనంగా టీజీవీపీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం న్యూస్) :**
తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ ఆధ్వర్యం లోఅమరవీరుల స్థూపం వద్ద టీజీవీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయూష్ బ్లడ్ బ్యాంకు లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడతూ టీజీవీపీ విద్యార్థి సంఘం 2012 జులై 30 న ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ లో పురుడు పోసుకుందని, మలి దశ ఉద్యమం లో మా తెలంగాణ రాష్ట్రం మాకు కావాలి అని పోరాడిందని, కొన్ని వందల కేసులు పెట్టిన వెనుకడుగు వెయ్యకుండా ముందు ఉండి పోరాడి ప్రత్యేకరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోశిందన్నారు. 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన అన్నతరం ప్రభుత్వం విద్యా అభివృద్ధి ని పక్కన పెట్టడం తో గడిచిన దశాబ్ది కాలం లో టీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై నిలదీసిందన్నారు. నూతనగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులని చిన్న చూపు చూస్తుందని తప్పకుండా విద్యార్థులతో కలిసి విద్యార్థులకి ఫీ రీయెంబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయకపోతే తప్పకుండా ఉద్యమిస్తామని, ఎప్పటికీ టీజీవీపీ విద్యార్థుల కోసం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిరుద్ , ప్రశాంత్, నగర నాయకులు మహేష్, సుజిత్, వెంకట్, లడ్డూ, రాజేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

### -చల్ల హరి శంకర్

**కరీంనగర్, జులై 30(నినాదం న్యూస్):**
ఆగస్టు ఒకటి తేదీ నాడు ఆటో డ్రైవర్ల దినోత్సవ సందర్భంగా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ ఆగస్టు 1 ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా పద్మా నగర్ లో జరిగే ఆటో డ్రైవర్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రతి ఆటో డ్రైవర్లు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల రాజేందర్ ప్రధాన కార్యదర్శి బండారి సంపత్ పటేల్ , ఉపాధ్యక్షులు రాంగోపాల్ రెడ్డి, నరసింహ నాయక్, కార్యవర్గ సభ్యులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న జగిత్యాల టౌన్ పోలీస్

### -17వ సారి విజయవంతంగా రక్తదానం చేసిన గోవిందుల జీవన్

**జగిత్యాల,జూలై30(నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న గోవిందుల జీవన్, తను ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా తనవంతు సాయం చేస్తూ అత్యవసర సమయంలో తనవంతు సాయంగా రక్తదానం చేస్తూ ఎన్నో ప్రాణాలను కాపాడుతున్నాడు. ఈ క్రమంలో మరోసారి రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాణదాతల తరపున జీవన్ కి ప్రత్యేక అభినదనలు తెలియజేశారు.



## ఘట్టమనేని బాబురావు సేవలు మరువలేనివి

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం న్యూస్) :**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా అధ్యక్షులు సుబ్బారావు, సెక్రటరీ పోశెట్టి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 68వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుబ్బారావు, సెక్రెటరీ పోశెట్టిలు మాట్లాడుతూ ఘట్టమనేని బాబురావు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 %ఐ% డైరెక్టర్ గా పని చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వారి అడుగుజాడల్లో వారు సూచించిన సేవా మార్గంలో తాము కూడా నడవడం జరుగుతుందన్నారు. చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రెటరీ శ్రీనివాసరావు, జోనల్ చైర్మన్ నవిత, సభ్యులు రాజ్యలక్ష్మి, రమాదేవి వెంకటలక్ష్మి, సవిత, మంజూష, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం న్యూస్) :**
మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు నిజామాబాద్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దండి వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మె నోటీసు అందించారు. కార్పొరేషన్ పరిధిలోని వాటర్ సప్లయ్, స్ట్రీట్ లైట్స్, గార్డెన్, ఫిల్టర్ బెడ్స్ లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.19,500 ఇవ్వాల్సి ఉండగా రూ.16,500 వేతనం అమలు చేస్తున్నారన్నారు. గత సంవత్సర కాలంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు జీవో 60 ప్రకారం కనీస వేతనం రూ 19,500 ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాలు అందించామన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కి, లేబర్ కమిషనర్ కి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కి, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ లకు వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు. అయినా మున్సిపల్ కార్పొరేషన్ నుండి కనీస స్పందన రాకపోవడంతో, కార్మిక చట్టాలను అనుసరించి చట్టబద్ధంగా సమ్మె నోటీస్ ఇవ్వాలని నిజామాబాద్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ సమ్మె నోటీస్ ఇచ్చిన 15 రోజుల లోపు కార్మికులకు కనీస వేతనం రూ. 19,500 అమలు చేస్తున్నట్లు ప్రకటించకపోతే ఆగస్టు మొదటి వారంలో ఎప్పుడైనా కార్మికులు సమ్మెలోకి వెళ్లానని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బీఎల్ టీయూ జిల్లా ఉపాధ్యక్షులు సబ్బని లత, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, నాయకులు రాహుల్, మురళి, వసంత్ తదితరులున్నారు.



## డంపింగ్ యార్డు తొలగించాలని కమిషనర్‌కు వినతి

**జమ్మికుంట, జూలై 30 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ సమీపంలో సర్వే నంబర్ 275,76,77,78 లో 2006 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 300 నిరుపేద కుటుంబాలకు నివేషణ స్థలం మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది. ఈ స్థలాలలో కొంతమంది ఆర్థిక స్తోమత కలిగిన వారు నిర్మాణాలు చేపట్టారు. స్తోమత లేని వారు జమ్మికుంటలో కిరాయిలలో జీవనం కొనసాగిస్తున్నారు. కాగా, నిరుపేదలకు పంపిణీ చేసిన నివేషణ స్థలాలను ఆక్రమించి ఆ స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్తను పారబోస్తున్నారు. విషయం తెలుసుకున్న సదరు బాధితులు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎవరూ పట్టించుకోకపోగా, చీదరింపులకు గురయ్యామని తెలిపారు. ఈ విషయమై తమకు న్యాయం చేయాలని మంగళవారం బాధితులు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ కు వినతిపత్రం సమర్పించారు.కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ ఈ విషయమై పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. తమకు ప్రభుత్వం కేటాయించిన స్థలమును డంపింగ్ యార్డుకు వాడుకుంటామని తెలిపారు. అయితే తమకు నిరుపేదలకు కేటాయించిన స్థలంలో తీసుకోబోమనీ చెప్పారు. ఈ సందర్భంగా నివేషణ స్థలాలు కోల్పోయిన పలువురు బాధితులు మాట్లాడుతూ 2006లో నిరుపేదలకు కేటాయించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. నేడు మళ్లీ నిరుపేదల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పారు. కాబట్టి తమపై దయతలచి ఇక్కడినుండి డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి, మా నివేషణ స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలాన్నారు. లేనియెడల ఇక్కడే తాము టెంటు వేసుకొని నిరాహార దీక్షకు దిగుతామని అన్నారు. కార్యక్రమంలో షమీం, వద్లకొండ వసంత, స్వరూప, సుమతి, కమల, సమత, మణెమ్మ ,అనంత, సరోజన, శారద సంతోష్ రమ విజయ, మల్లీశ్వరి ,శ్రీలత, రమ, సత్తెమ్మ సారయ్య రాజేందర్, పాపమ్మ, భద్రయ్య,నాగిశెట్టి వెంకటేశ్వర్లు, చిట్టి పెద్దలు, ఎస్ సమ్మయ్య, శంకర్, అనిల్, గూడపు రమా, రాజలక్ష్మి, కనకం సరోజన, మల్లీశ్వరి, చిట్యాల విజయలక్ష్మి, ఇల్లందుల శారద తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన చరిత్ర ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిది

**జమ్మికుంట, జూలై 30 (నినాదం న్యూస్):**
మానుకోటలో ఉద్యమ కారులపై రాళ్ళు రువ్విన వ్యక్తి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి అన్నారు. మంగళవారం జమ్మికుంట లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడిన వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదవులను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర సాధన ధ్యేయంగా పని చేసిన వ్యక్తి అని కొనియాడారు. కళ్ళల్లో పెప్పర్ స్ప్రే కొట్టిన కూడా ఏ మాత్రం వెనుకడుగు వేయలేదన్నారు. ఆలాంటి వ్యక్తిత్వం ఉన్న మంత్రిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందన్నారు. మంత్రిపై లేని పోని విమర్శలు చేసి మీడియాలో హైలెట్ కావాలని కౌశిక్ రెడ్డి చూస్తున్నాడన్నారు. దళిత మహిళ మంత్రి అని చూడకుండా నిండు అసెంబ్లీలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బాధాకరం అన్నారు. ఇలాంటి వ్యక్తులను అసెంబ్లీ నుండి బహిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మహిళ గవర్నర్ అని కూడా చూడకుండా చెప్పరాని పదజాలంతో దూషించాడని గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే లాగా హుందాగా వ్యవహరించకుండా వీధి రౌడిలా మాట్లాడటం చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, అయిన అతడి వ్యవహార శైలిలో మాత్రం మార్పు రావడం లేదన్నారు.



## సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**జమ్మికుంట, జూలై 30 (నినాదం న్యూస్):**
ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు పల్లె పల్లెలో దండోరా జెండా ఆవిష్కరణ లో భాగంగా మహాజన సోషలిస్ట్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం హుజురా బాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు. జెండా ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఇంజం వెంకటస్వామి హుజురాబాద్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు రొంటాల రాజ్ కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా తుమ్మనపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో రుద్రారపు రామచంద్రం మాదిగ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్ల వర్గీకరణ న్యాయబద్ధమైన పోరాటం గత 30 సంవత్సరాల నుండి జరుగుతుందని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకొని కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ డివిజన్ లో నిరంతర పోరాటం జరుగుతుందని మాదిగ, ఉప కులాలకు న్యాయమైన వాటా దక్కటం కోసం పోరాటంలో భాగంగా హుజురాబాద్ మండలంలో ప్రతి గ్రామంలో మాదిగ దండోరా జెండా ఆవిష్కరణ జరుగుతుందని వివరించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వర్గీకరణ చేస్తామని మాదిగల విశ్వరూప మహాసభలో లక్షలాది ఉంది మాదిగల సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మాదిగ ఉప కులాల ప్రజలకు న్యాయం చేయాలని విన్నవించారు.ఎమ్మార్పీఎస్ నాయకులు కలవల సంపత్ , కలవల వీరస్వామి , మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

## మల్యాలలో రైతు నేస్తం



**మల్యాల, జులై 30 ( నినాదం న్యూస్) :**
మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. రెండో విడత రుణమాఫీ లక్ష 50 వేల వరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల రుణాల ఖాతాకు జమ చేయగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రైతులకు రుణమాఫీ ఇచ్చిన విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, వైస్ చైర్మన్ మ్యాక లక్ష్మణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు కారుణ్య, మంజుల, శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, తాటిపాముల జగదీశ్వర్ అగంతపు వంశీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో ఇసుక ట్రాక్టర్‌ల తనిఖీ



**కరీంనగర్, జులై 30(నినాదం న్యూస్ ):**
మానకొండూర్ మండల కేంద్రంలోని తూర్పు దర్వాజ వద్ద స్థానిక సిఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పోలీసులు ఇసుక వాహనాలను తనికి చేశారు. ఇసుక టాక్స్ లేకుండా, సరైన ధృవపత్రాలు, లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని సిఐ సదన్ కుమార్ హెచ్చరించారు.ఈ తనిఖీలో సిఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ములుకనూరు రైతు వేదికలో రుణ మాఫీ సంబరాలు

**భీమదేవరపల్లి జూలై 30 (నినాదం న్యూస్):**
రెండవ విడత రుణమాఫీ రైతుల రుణ ఖాతాల్లో జమ కావడంతో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు రైతువేదికలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు హాజరైన రైతులు, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీపై వివరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో సైతం రైతు సంక్షేమానికి పెద్దపేట వేసిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి రెండవ విడక రూ.1.50లక్షలు రైతుల రుణ ఖాతాల్లో జమచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అఫ్జల్ పాషా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, బ్యాంకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## సి.ఐ.టి.యు నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

**మునగాల, జులై 30 (నినాదం న్యూస్):**
గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సంఘం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ ధర్నా కు పోకుండా అడ్డుపడి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ ధర్నా పిలుపులో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్టులు చేయడం నిర్బంధించడం సరియైనది కాదని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చెయ్యాలని చేస్తుందని జాప్యం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.గ్రామపంచాయతీ మండల కార్మిక అధ్యక్షులు ఎల్ నాగార్జున, ధారా రవి,సిహెచ్ వెంకటేష్, రాజేష్, రేణుక, ఉదయమ్మ,నాగలక్ష్మి,బిక్షం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన



**జమ్మికుంట, జులై 30 (నినాదం న్యూస్):**
ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి ఆదర్శ పాఠశాలలో "శిక్షా సప్తా హా"చివరి రోజు కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం చే సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసి దాస్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని సాధ్యమైనంతవరకు తమ పరిసరాలను తడి లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీతంపేట వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు.

## మరణించిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**-స్నేహం అంటే ఇదే అని నిరూపించిన బాల్యమిత్రులు**



**జమ్మికుంట, జూలై 30 (నినాదం న్యూస్):**
ఇల్లంతకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన ఇనుగాల రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన రామస్వామి కి భార్య ఒక పాప ఉన్నారు. రామస్వామి మృతితో అతని చిన్ననాటి మిత్రుడు ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని తపనతో రామస్వామి తో చిన్నప్పుడు చదువుకున్న స్నేహితులు అందరు కలిసి మానవతా దృక్పథంతో రామస్వామి కూతురికి 50000 రూపాయలు జామచేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్సడ్ డిపాజిట్ చేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ స్నేహితుడు బ్రతికి ఉన్నప్పుడు స్నేహం చేయడం కాకుండా చనిపోయిన తర్వాత ఆ కుటుంబానికి అండగా నిలవడానికి సహకరించిన మా చిన్ననాటి మిత్రులందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విరాళన్ని మేకల రవి ఆధ్వర్యంలో ఉమేష్ స్వప్న అరుణ హరీష్ నవీన్ సతీష్ రత్నాకర్ అశోక్ రాజు ప్రారశురాం రాజేందర్ తదితరులు కలిసి అందించారు

## మైనర్ బాలికపై అత్యాచారం

- నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష
- రూ 5000 జరిమానా
- బాధిత మైనర్ బాలికకు 3 లక్షల రూపాయలు పరిహారం.

**జగిత్యాల,జూలై 30(నినాదం న్యూస్):**
జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనికి చెందిన 4 సంవత్సరాల మైనర్ బాలిక తన ఇంటి దగ్గరలో గల కిరణం షాప్ లో తన అన్న తో కలిసి తిను బండరాలను కొనుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన నిందితుడు కండ్లె రమేష్ బాబు వయసు 32 సంవత్సరాలు అనే వ్యక్తి మైనర్ బాలిక అన్నను కిరాణం షాప్ లోకి వెళ్లి టమాటాలు కొనుక్కొని రమ్మని పంపించి మైనర్ బాలికను ఇంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేయగా మైనర్ బాలిక అరుపులు విని అక్కడికి వచ్చిన మైనర్ బాలిక అన్న ఆ సంఘటన చూసి అరవగా పక్కన ఉన్న వారందరూ అందరూ వచ్చేసరికి నిందితుడైన రమేష్ బాబు పారిపోయాడు.బాలిక తల్లీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై సతీశ్ కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజేశ్ ,కృష్ణ కుమార్ కేసును విచారించారు. పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ ఈ నెల 24 న నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ. 5000జరిమాన, బాధిత బాలికలకు 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ కేసుల్లో తప్పకుండా శిక్ష పడుతుంది గమనించిన నిందితుడు కండ్లే రమేష్ బాబు 24 న కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతుందనే విషయం తెలుసుకున్న న్యాయమూర్తి నీలమ జిల్లా జడ్జి నిందితుడు పై వారెంట్ ఇష్యూ చేయగా మంగళవారం పోలీసులు నిందితుడు అయిన కండ్లే రమేష్ బాబు పట్టుకొని జైలుకు తరలించారు.ఈ కేస్ లో పీపీ మల్లికార్జున్,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా సి.ఐ లు, రాజేశ్, కృష్ణ కుమార్ ఎస్సై సతీశ్, ఎస్.ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్ నరేశ్, కానిస్టేబుల్స్ కిరణ్, రాజు, మమత లు నిందితునికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. పై కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## చొప్పదండి పట్టణ కేంద్రంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**-బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**

**కరీంనగర్, జులై 30(నినాదం న్యూస్):**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ నాయకత్వంలో వచ్చేనెల 5,6,7 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ పేర్కొన్నారు.



జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా మహిళ అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణ కేంద్రంలో హలో బీసీ చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ హాజరై పట్టణ కేంద్రం చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య గారి నాయకత్వంలో వచ్చేనెల ఆగస్టు 5, 6, 7 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. దీనికి పెద్ద ఎత్తున బీసీ కుల సంఘాల నాయకులు, మేధావులు,విద్యార్థులు, బీసీ సంఘాల నాయకులు వేలాదిగా తరలివచ్చి జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, దేశవ్యాప్తంగా జనాభాలో బిసి కుల గణన ను వెంటనే ప్రారంభించాలని, కేంద్రంలో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖని ఏర్పాటు చేయాలని, క్రిమిలేయర్ ఎత్తివేయాలని ప్రధాన డిమాండ్లతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం కరీంనగర్ నగర అధ్యక్షులు అనుమాసా నితిన్, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, నిట్టు శ్రీనివాస్,అమరగొండ శ్రీనివాస్, రమ బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రెండవ విడతలో 6 లక్షల 40 వేల మంది రైతులకు రూ. 6,190 కోట్ల రుణమాఫీ

- ఆధార్ ప్రామాణికంగానే రైతు రుణ మాఫీ
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్
- లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణమాఫీ పూర్తి
- వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**జగిత్యాల,జూలై 30(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందని, నేడు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో నిధులు జమ చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ అనే నిరూపించేందుకు రైతు రుణమాఫీ కార్యక్రమంలో మలి విడత కింద 1,50,000 వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ నిధులను ఈ రోజు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతు దేశంలో ఏ మూలనా ఉన్న 10 మందికి ప్రయోజనం చేకూరాలని పంట రుణాలు తీసుకొని వచ్చి పంటలు పండిస్తే, ఆశించిన మేర ఉత్పత్తి కాకపోవడం గిట్టుబాటు ధర దొరకపోవడం వంటి కారణాల వల్ల బ్యాంకు రుణాలు చెల్లించకుండా ఉన్నారని తెలిపారు. రైతుల కష్టాలను చూసి వ్యవసాయం చేసే ప్రతి రైతు ఆనందంతో ఉండాలని, ఆర్థిక సంక్షోభంలో కురుకోవద్దని ఉద్దేశంతో వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నేడు రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం ఉన్నప్పటికీ రైతులకు 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని , మొదట లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న దాదాపు 11 లక్షల 30 వేల మంది రైతులకు 6098 కోట్ల రుణమాఫీ నిధులను జూలై 18న విడుదల చేశామని, నేడు రెండవ విడత క్రింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు 6190 కోట్ల రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నామని సీఎం తెలిపారు.దేశంలో ఆహార భద్రత చట్టం ,విత్తన సబ్సిడీ ఎరువుల సబ్సిడీ, వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, పంటల బీమా, రైతుల పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కల్పించింది ప్రభుత్వమని సీఎం పేర్కొన్నారు.ఆగస్టు నెలలో రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ పూర్తి చేసి రైతులకు రుణ విముక్తి కల్పిస్తామని, దేశానికి స్వాతంత్రం వచ్చినట్లు రైతులకు కూడా ఆగస్టు మాసంలో రుణాలు నుంచి స్వేచ్ఛ వస్తుందని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ దేశంలో ఏ ఇతర రాష్ట్రం చేయలేదని , తెలంగాణ మాత్రమే భారీ ఎత్తున రైతులకు రుణాలు మాఫీ చేస్తుందని సీఎం పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని మాత్రమే ఆకాంక్షించి తమ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేపడుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థల మొండి బకాయలు చెల్లించేందుకు బ్యాంకులు వన్ టైం సెటిల్మెంట్ అవకాశం కల్పిస్తుందని, కానీ తమ ప్రభుత్వం రైతులకు సంబంధించిన రుణాలు ఫుల్ టైం సెటిల్మెంట్ ఒకేసారి చేస్తున్నామని సీఎం అన్నారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జగిత్యాల జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న 39 వేల 229 మంది రైతుల ఖాతాల్లో 207 కోట్లు ప్రభుత్వం గతంలో జమ చేసిందని అన్నారు. నేడు లక్షన్నర వరకు ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధులు విడుదల చేస్తుందని, మన జగిత్యాల జిల్లాలో రెండో విడత 19 వేల 623 మంది రైతులకు సంబంధించి 169 కోట్ల రుణాలు మాఫీ కానున్నాయని కలెక్టర్ తెలిపారు.రెండవ విడతలో రైతు రుణమాఫీ జరిగిన లబ్ధిదారుల బ్యాంకు రుణాలను రెన్యువల్ చేసుకుని రుణమాఫీ సొమ్మును వారి సేవింగ్స్ ఖాతాలలో జమ చేయాలని, దీనికోసం బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాణి, జిల్లా సహకార అధికారి రఘువరన్, ఎల్డీఎం రాంకుమార్, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు రైతులు ప్రజా ప్రతినిధులు వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీని ఆదుకోండి

- భారీ వర్షాలతో కాలనీకి పెను ప్రమాదం
- నిధులు మంజూరు చేయాలని చేయాలని ప్రణవ్‌కు వినతి



**జమ్మికుంట, జూలై 30 (నినాదం న్యూస్) :**
తరాలు మారిన జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీ తలరాతలు మాత్రం మారడం లేదు. చినుకు పడితే వణుకుతున్న హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు. గతంలో కురిసిన భారీ వర్షాలతో హౌసింగ్ బోర్డ్ కాలనీ చాలావరకు నీట మునిగి ఎన్నో కుటుంబాలను రోడ్డు మీద పడేలా చేశాయని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో హౌసింగ్ బోర్డ్ కాలనీకి నిధులు మంజూరు చేసి కాలనీ ప్రజలను ఆదుకోవాలని ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబును కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో అభివృద్ధి పనుల కొరకు సుమారు 50 లక్షల రూపాయలు నిధులు అవసరమవుతాయి అని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్ళమని అందులో భాగంగానే మంగళవారం నియోజకవర్గం ఇంచార్జ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలు వివరించి ప్రణవ్ బాబును కలిసి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరినట్లు నరేష్ గౌడ్ తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు ప్రాణాలను అరచేతులు పెట్టుకొని ఉంటున్నారని ఇప్పటికైనా మంత్రి ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేస్తే హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు సంతోషంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ తో పాటు కాంగ్రెస్ నేత గడ్డం దీక్షిత్ ఉన్నారు.

# పుల్లూరి ప్రభాకర్ రావుకు ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తేల్చండి

- తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందే
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్



**జమ్మికుంట, జూలై 30 (నినాదం న్యూస్):**
నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు ను డబ్బులు అడిగిన వ్యక్తి నా అనుచరుడైతే నాపై ప్రభాకర్ రావు మనిషి అయితే తన పై కేసు నమోదు చేయాలని హుజురాబాద్ పోలీసులకు విజ్ఞప్తి చేస్తూ ఫిర్యాదు చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తిప్పారపు సంపత్. గత వారం రోజుల కిందట నాగార్జున పాల డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావుకు ఎవరో అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి తిప్పారపు సంపత్ అనుచరుడిని అని 15 లక్షల రూపాయలు అడిగిన వ్యక్తి ఎవరో తెల్చాలని కుట్ర చేసిన వ్యక్తులు ఎవరో తేల్చాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ నాపై డబ్బులు అడిగాడు అని వస్తున్న వార్తలను పూర్తిగా ఖండిస్తూ వాటిలో నిజం తేల్చాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో కూడా ఈటల రాజేందర్ అక్రమ ఆస్తులపై ప్రశ్నించినందుకు అనేక అక్రమ కేసులు పెట్టి 62 రోజులు నన్ను నా అనుచరులను జైల్లో పెట్టడం జరిగింది. ఇప్పుడు నాగార్జున పాల డైరీ కార్మికులకు అన్యాయం జరిగిందని నాగార్జున డైరీ పాలల్లో పాల పౌడర్ కలుపుతున్నారని ప్రజాస్వామ్యబద్ధంగా అధికారులకు ఫిర్యాదు చేస్తే నాపై కుట్ర చేసి ఒక వ్యక్తి నా అనుచరుడు 15 లక్షలు అడుగుతున్నారని ఒక ఆడియో రిలీజ్ చేసినారు. దళితులు దొరలను ప్రశ్నించడమే నేరమైతే ? ప్రశ్నించిన ప్రతిసారి మా పై అక్రమ కేసులు పెడితే ? ఈ ప్రజాస్వామ్యంలో మా పాత్ర ఏంటి అని మేము అడుగుతున్నాం. దళితులను కాపాడవలసిన చట్టాలే దళితులను నేరస్తులను చేస్తే ఈ సమాజంలో ప్రజాస్వామ్యం ఉందా ? లేదా ? నాగార్జున డైరీ పుల్లూరి ప్రభాకర్ రావుకు ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తేల్చాలని ఎవరెవరు ఆ కుట్రలో భాగస్వాములైనరో తేల్చాలని నా అనుచరుడే డబ్బులు అడిగి ఉంటే నాపై కూడా కేసు నమోదు చేయాలని, లేదా నాగార్జున డైరీ చైర్మన్ ప్రభాకర్ రావు కుట్ర చేసి ఉంటే తనపై కేసు నమోదు చేయాలని ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజ నిజాలు తేల్చాలని పోలీసులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

# యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పనకు సర్కారు ప్రత్యేక కృషి

- స్కిల్ యూనివర్సిటీతో ఏటా 20 వేల మందికి శిక్షణ
- అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టడంపై కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు హర్షం



**కరీంనగర్, జులై 30(నినాదం న్యూస్ ):**
కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతిష్టాత్మక తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పబ్లిక్ ప్రయివేట్ పార్ట్నర్షిప్ బిల్ 2024)ను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.ఈ మేరకు శాసనసభలో పరిశ్రమల, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారని తెలిపారు.విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగావకాశాలు కల్పించే సమున్నత లక్ష్యంతో ప్రయివేట్ సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని పేర్కొన్నారు.ఉపాధి అవకాశాలున్న రంగాలకు సంబంధించి వివిధ కోర్సులను ఈ యూనివర్సిటీలో అమలు చేస్తుందని చెప్పారు. ఏటా 20 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా దీనిని తీర్చిదిద్దనున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన సాగిస్తున్నదని చెప్పారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకులు నిరుద్యోగులతో చెలగాటమాడారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నిర్మూలన లక్ష్యంగా ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

# బీసీల పట్ల సర్కార్ చిన్నచూపు హామీల పట్ల నిర్లక్ష్యం

- బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నెట్టు శ్రీశైలం



**కరీంనగర్, జులై 30(నినాదం న్యూస్ ):**
రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఇటీవల ప్రకటించిన బడ్జెట్ లో బీసీలకు కేవలం 9,200 కోట్లు కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందని , బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నెట్టు శ్రీశైలం అన్నారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని, బడ్జెట్లో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీవ్ర అన్యాయం మోసాన్ని నిరసిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ మంగళవారం రోజున కరీంనగర్లోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో బీసీ కులగనన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి విద్యా ఉద్యోగ రంగాలలో 20 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు పెంచకుండానే వెళ్దామని చూస్తుందని , బీసీ సమాజం అంతా ఈ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ ను పూర్తిగా అటకెక్కిచ్చిందన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ




**కరీంనగర్, జులై 30(నినాదం న్యూస్ ):**
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబు రావు గట్టమనేని జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో స్థానిక ఇటుక బట్టి నందు అల్పాహారం వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు గట్టమనేని జన్మదినం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ సేవా ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు అల్పాహారం వితరణ కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతల కిషన్ పటేల్ క్లబ్ సెక్రటరీ తోట రాజేందర్ బట్టు వెంకటేష్ కరీంనగర్ క్లబ్ స్మార్ట్ సిటీ ప్రెసిడెంట్ మంద వెంకటరమణారెడ్డి గూడ రమణారెడ్డి బెల్లం నరేందర్ తదితరులు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు గట్టమనేని జన్మదినం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గుంటూరు పల్లె ఆధ్వర్యంలో కపిల్ బాల కుటీర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు అల్పాహారం వితరణ కార్యక్రమం చేయడం జరిగినది ప్రెసిడెంట్ నాడెం భూమయ్య జోన్ చైర్మన్ చింతల కిషన్ పటేల్, ట్రెజరర్ సాయినేని రవీందర్ తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కామిరెడ్డి నరసింహారెడ్డి, జోన్ చైర్మన్ చింతల కిషన్ పటేల్ బట్టు రాజేందర్, మాసినేని చక్రధర్, ఆసిరి సుమన్,బోడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించండి మహాప్రభో



**వెల్గటూర్,జూలై30(నినాదం న్యూస్):**
తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని మండలంలోని తాజా మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.మండలంలోని పలువురు మాజీ సర్పంచులు తమ హయాంలో జరిగిన రైతు వేదికల నిర్మాణం,మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఆధునీకరణ,క్రీడా ప్రాంగణాలు,పల్లె ప్రకృతి వనాలు,సైడ్ డ్రైనేజీల నిర్మాణం.. తదితర అభివృద్ధి కార్యక్రమాలను అప్పులు చేసి మరీ నిర్మించామని.. నెలలు గడుస్తున్నా తమకు బిల్లులు,గౌరవ వేతనం రావడం లేదని మండలంలోని పలు గ్రామాల తాజా మాజీ సర్పంచులు గంగుల నగేష్,మెతుకు స్వరూప స్వామి,రామిళ్ళ లావణ్య సనీల్ ,ధ్యానపల్లి లక్ష్మీ ఎల్లయ్య, ,కొమ్ము రాంబాబు,బోడకుంటి రమేష్,కొప్పుల విద్యాసాగర్,నక్క మౌనిక రవితేజ,రవి,చెల్లూరి స్వరూప రామచందర్,తదితరులు ఎంపీడీవో రవీందర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.గత ప్రభుత్వ ఒత్తిడి మేరకు అప్పులు చేసి మరి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు రావలసిన బిల్లులు చెల్లించాలని,లేనిపక్షంలో తమకు చావే శరణ్యమని పలువురు తాజా మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మాజీ ప్రజా ప్రతినిధుల అభ్యర్థనను ఉన్నతాధికల దృష్టికి తీసుకెళ్తానని ఎంపిడిఓ అన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

**వెల్గటూర్,జూలై30(నినాదం న్యూస్):**
గత పది సంవత్సరాలుగా పాఠశాలలో విద్యాబోధన అందించి అనేకమంది విద్యార్థులను సన్మార్గంలో నడిపించిన ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేని, ప్రభుత్వ ఉద్యోగంలో



బదిలీలు సహజమని గొడిసెల పేట తాజా మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి అన్నారు.ఎండపల్లి మండలంలోని గొడిసెలపేట ప్రాథమిక పాఠశాలలో గత 11 సంవత్సరాల నుండి ఉపాధ్యాయురాలుగా సేవలందించిన గొట్టె ముక్కుల మునీంద్ర, చంద్రశేఖర్లు బదిలీపై వెళ్లడంతో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లుగా విద్యార్థులను విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ తల్లిదండ్రుల మన్ననలు పొందిన మునీంద్ర సేవలు గొప్పవని కొనియాడారు. అనంతరం ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పద్మనాభం, ఉపాధ్యాయులు స్రవంతి,వెంకటస్వామి,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశం,నాయకులు సంద కనకయ్య,మెరుగు మహేందర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గోంగూర తింటే.. ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్‌లు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. మనకు రోజూవారీగా కావాల్సిన విటమిన్ సిలో 53 శాతం గోంగూరలో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది. గోంగూర పూలను దంచి అరకప్పు రసం చేసి దాన్ని వడకట్టి దానిలో అరకప్పు పాలు కలిపి ఉదయం, సాయంత్రం రెండుపూటలా తాగితే. కంటికి మంచి జరుగుతుంది. గోంగూర ఆకుల పేస్ట్‌ను తలకు పట్టించి కొంతసేపు అయ్యాక స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు రాలడం, చుండ్రు సమస్య తగ్గుతుంది. గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. వారంలో మూడు, నాలుగు సార్లు తీసుకుంటే.. హైబీపిని పూర్తిగా కంట్రోల్ చేస్తుంది. దగ్గు, ఆయాసం, తుమ్ములతో బాధపడేవారికి గోంగూర ఉపశమనం కలిగిస్తుంది. ఈ సమస్యతో బాధపడేవారు గోంగూర తినడం వల్ల ఫలితం ఉంటుంది. గోంగూరలో ఉండే క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. అంతే కాకుండా దీనిని పులిహోరలా చేసుకుని కూడా తినొచ్చు. గోంగూర నుంచి తీసిన జిగురును నీటిలో కలిపి తాగితే విరేచనాలు తగ్గుతాయి. పీరియడ్స్ సమయంలో మహిళలు కాళ్లు లాగడం, నడుం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. నీరసంగా ఉంటారు. ఇలాంటి సమయంలో గోంగూర తినడం వల్ల వారి శరీరానికి శక్తి లభిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచడంలో, విరిగిన ఎముకలు త్వరగా అతుకునేలా చేయడంలో గోంగూర ఉపయోగపడుతుంది. గోంగూరలో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. దీంతో డ్యామేజ్ అయిన హేయిర్ ఆరోగ్యంగా నిగనిగలాడుతుంది.



# పీరియడ్స్ సమస్యల నివారణకు ఆయుర్వేద చిట్కాలు



అమ్మాయిల వయస్సు పెరిగే కొద్దీ వారి శరీరంలో అంతర్గతంగానూ, బాహ్యంగానూ అనేక మార్పులు వస్తుంటాయి. ప్రత్యేకించి యుక్తవయస్సులో ప్రవేశించినప్పుడు శారీరంలో హార్మోన్ల మార్పులు స్పష్టం తెలుస్తాయి. వాటిలో ఒకటి పీరియడ్స్. అమ్మాయిల్లో రుతుక్రమం అనేది గర్భం దాల్చే సామర్థ్యాన్ని పొందడంలో మొదటి మెట్టును సూచిస్తుంది. ఫలితంగా ప్రతి నెలా రుతుక్రమం వస్తుంది. అమ్మాయిల హార్మోన్ల వ్యవస్థ మొత్తం శరీరంపై ప్రభావితం చూపిస్తుంది. పీరియడ్స్ కారణంగా వీరిలో త్వరగా ఐరన్ కూడా లోపిస్తుంది. కాబట్టి ఈ సమయంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. చాలా సార్లు మహిళలు పీరియడ్స్ లేదా మెనోపాజ్ కారణంగా అనేక శారీరక సమస్యలను ఎదుర్కొంటారు. కేవలం కొన్ని సాధారణ ఆహారాలతోనే ఐరన్ లోపాన్ని అధిగమించవచ్చుంటున్నారు ప్రముఖ ఆయుర్వేద నిపుణులు. ముఖ్యంగా ఉసిరికాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మహిళలకే కాకుండా పిల్లలు, వృద్ధులతో సహా అన్ని వయసుల వారికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోజువారీ ఆహారంలో పచ్చి ఉసిరి లేదా ఉసిరి పొడి లేదా ఉసిరి రసం ఏదైనా తీసుకోవచ్చు. బలహీనత నుంచి రక్తహీనత సమస్య వరకు అన్నింటికీ ఖర్జూరం బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి ఖర్జూరాలను సూపర్‌ఫుడ్‌గా మహిళలు రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ఇది బరువు పెరుగుట, అలసటను తగ్గించడం, ఐరన్ స్థాయిలను పెంచడం, క్రమరహిత పీరియడ్స్‌లో ప్రభావవంతంగా పనిచేస్తుంది. నువ్వులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది కండరాలు, ఎముకల ఆరోగ్యానికి అలాగే నాడీ వ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నువ్వులు అసమతుల్యత సమస్యల కారణంగా మహిళల్లో పీరియడ్స్ నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే కొబ్బరి కూడా ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుంది. పిత్త, ఆర్థరైటిస్ సమస్యల నుంచి శక్తిని పెంచడంలో, ఎముకల ఆరోగ్యాన్ని, థైరాయిడ్ సమస్యలను నిర్వహించడంలో కొబ్బరి ప్రభావవంతంగా పనిచేస్తుంది. అందుకే ప్రతిరోజూ ఒక చిన్న కొబ్బరి ముక్క తినాలి. ఐరన్ లోపాన్ని అధిగమించడానికి నల్ల ఎండుద్రాక్ష బలేగా ఉపయోగపడుతుంది. కడుపును శుభ్రపరచడానికి, అధిక పిత్తాన్ని తగ్గించడానికి, శరీరానికి పోషకాలను అందించడానికి, మానసిక ఆరోగ్యానికి కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## రాత్రిళ్లు చేసే ఈ పొరబాట్లు మీ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను అమాంతం పెంచేస్తాయ్..! వెంటనే మానేయండి



నోటికి రుచికరమైన ఆహారం ఆరోగ్యానికి ఎల్లప్పుడూ కీడు తలపెడుతుంది. ముఖ్యంగా వేయించిన ఆహారంలో కొలెస్ట్రాల్ విపరీతంగా పెరుగుతుంది. దీంతో చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ బారిన పడే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ నిర్వహించిన సర్వే ప్రకారం.. భారతదేశంలో 52 శాతం మంది చెడు కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ నియంత్రణలో లేకుంటే పెను ప్రమాదం. దీనివల్ల గుండెపోటు వచ్చే అవకాశం పెరుగుతుంది. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదం నుంచి బయటపడొచ్చు. దానితో పాటు కొన్ని రోజువారీ అలవాట్లను కూడా మార్చుకోవాలి. రాత్రిపూట చేసే కొన్ని చెడు అలవాట్ల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ ఊబకాయాన్ని పెంచుతుంది. కిడ్నీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడానికి ఈరోజే ఆ అలవాట్లను మార్చుకోండి. రాత్రిపూట తక్కువగా తినాలి. రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య రాత్రి భోజనం చేయాలని వైద్యులు చెబుతున్నారు. ఆహారంలో సూప్, సలాడ్ వంటి తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది. అన్నం, చపాతీ తిన్నా తక్కువ పరిమాణంలో మాత్రమే తినాలి. రాత్రిపూట ప్రొటీన్లు తక్కువగా తీసుకోవడం మంచిది. చేపలు లేదా మాంసం తినడానికి బదులుగా, తక్కువ మసాలా, నూనెతో వండిన ఆహారాన్ని తీసుకోవాలి. రాత్రిపూట భారీ భోజనం జీర్ణక్రియ సమస్యలను కలిగిస్తుంది. రాత్రిపూట పనిచేసే వారిలో చాలా మంది, పనిచేసేటప్పుడు నిద్రపోకుండా ఉండేందుకు చాక్లెట్లు లేదా కాఫీ తీసుకుంటూ ఉంటారు. కొలెస్ట్రాల్ తగ్గాలంటే ఇప్పుడే ఈ అలవాటు మానేయాలి. 'మిడ్‌నైట్ క్రేవింగ్స్' అనే పదం రాత్రిళ్లు రెగ్యులర్‌గా నిద్రలేచే వారికి బాగా సుపరిచితమే. ఇలా చాలా మంది రాత్రిళ్లు బర్గర్లు, పిజ్జా, సలామీ లేదా ఇతర ఆహారాన్ని తింటుంటారు. అయితే కొలెస్ట్రాల్ సమస్యలుంటే రాత్రిపూట ఈ ఆహారాలకు దూరంగా ఉండాలి. మీకు ఇప్పటికే కొలెస్ట్రాల్ ఉంటే, తప్పనిసరిగా ఆల్కహాల్ అలవాటు మానేయాలి.

## అవని

### జిల్లేడు చెట్టు ప్రతి భాగం అద్భుతమైనదే..!



ఔషధ గుణాలు కలిగిన అనేక చెట్లు, మొక్కలు మన చుట్టూ ఉన్నాయి. కొందరు వాటిని ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. కొందరు కొన్ని మొక్కలను ప్రమాదకరమైనవిగా భావిస్తారు. అలాగే, ఆయుర్వేదంలో జిల్లేడు మొక్కలోని అన్ని భాగాలను ఔషధంగా వాడతారు. ఇందులోని లక్షణాలతో అనేక రకాల వ్యాధులకు కూడా జిల్లేడు చెట్టు చెక్ పెడుతుందని మీకు తెలుసా..? జిల్లేడు మొక్క.. ఇది మనందరికీ తెలుసు. పాడవు పడినా భూముల్లో ఈ మొక్కలు విరివిగా పెరుగుతుంటాయి. మనం వీటిని ఎక్కువగా పట్టించుకోం. కానీ, ఇందులో ఉన్న ఔషధ గుణాలు, ఆరోగ్యప్రయోజనాలు తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోవాల్సిందే..!

ఈ జిల్లేడు పూలను దేవుడి మెడలో మాలగా వేస్తుంటారు. ముఖంగా ఆంజనేయుడు, గణపతి పూజకు ఎక్కువగా వాడుతుంటారు. అలాగే జిల్లేడు ఆకులు, వేర్లు, పూలు, విత్తనాలను ఆయుర్వేదంలో ఔషధంగా వినియోగిస్తారు. ఇందులోని లక్షణాలతో మలబద్ధకం, విరేచనాలు, కీళ్ల నొప్పులు, దంత సమస్యలు వంటి ఇబ్బందులు తొలగిపోతాయి. ఆయుర్వేదం ప్రకారం జిల్లేడులో ఉన్న యాంటీ ఆక్సిడెట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గాయాలను త్వరగా నయం చేస్తాయి. మెత్తగా రుబ్బి తీసిన జిల్లేడు ఆకుల రసాన్ని ఒంటి మీద వాపులపై రాస్తే ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మధుమేహానికి కూడా జిల్లేడు మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఈ మొక్కలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలున్నాయి. ఈ జిల్లేడు ఆకులతో తలనొప్పి ఇట్టే తగ్గుతుంది. ఈ ఆకుల పేస్ట్ ని నుదిటి మీద అప్లై చేసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. ఫైల్స్ తో బాధపడే వారికి ఈ చెట్టు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కీళ్ల నొప్పులను కూడా తగ్గిస్తుంది. ఆకు పువ్వు రసం మొటిమలు, దురద వంటి చర్మ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఈ పువ్వులను పేస్ట్ చేసి చర్మంపై అప్లై చేయడం వల్ల మొటిమలు, దురద వంటి అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. లేత జిల్లేడు చిగుళ్లను తాటి బెల్లంతో కలిపి చిన్న చిన్న మాత్రలుగా చేసుకుని ఉదయం, సాయంత్రం తీసుకోవడం వల్ల మహిళకు ఎదురయ్యే పిరియడ్స్ నొప్పులు తగ్గుతాయి. జిల్లేడు ఆకు, పువ్వు రసాన్ని చెవిలో వేసుకోవడం వల్ల చెవి ఇన్ఫెక్షన్, మంట నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది చెవి సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది. అయితే, ఇది వైద్యుని సలహా లేకుండా చేయకూడదు. పేగులలో ఉండే పుండ్లు తగ్గడానికి జిల్లేడును ఉపయోగిస్తారు. నరాల బలహీనతకు అస్తమా, రక్త ప్రసరణ సజావుగా జరిగేందుకు దీనినే ఉపయోగిస్తారు. ఈ పువ్వు ఆస్తమా రోగులకు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది. ఈ పువ్వును దగ్గు నుండి ఉపశమనానికి కూడా ఉపయోగిస్తారు. క్యాన్సర్ నుండి ప్రజలను రక్షించడంలో ప్రభావవంతంగా ఉండే జిల్లేడులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని అనేక శాస్త్రీయ అధ్యయనాలు కనుగొన్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.

## మార్కెట్

### అమెజాన్‌లో కళ్లు చెదిరే ఆఫర్స్.. 80 శాతం డిస్కౌంట్..



గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ పేరుతో ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్‌లో కొత్త సేల్ వస్తోంది. ఈ సేల్ సమయంలో అనేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ కోసం మైక్రో సైట్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఇక్కడ అనేక తగ్గింపులను అందుకోవచ్చు. ఈ సేల్‌లో 80 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. మీకు 80 శాతం తగ్గింపు లభిస్తుంది. కమింగ్ సూన్ అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ అంటూ సదరు సంస్థ ప్రకటించింది. అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సందర్భంగా ఎస్‌బీఐ కార్డ్‌పై 10 శాతం తక్షణ తగ్గింపు అందుబాటులో ఉంటుంది. బ్యాంక్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంటుంది. ఈ సేల్ త్వరలో ప్రారంభం కానుందని తెలుస్తోంది. అయితే వస్తున్న నివేదికల ప్రకారం.. ఆగస్టు 6 నుంచి ప్రారంభమై వారం రోజులు లేదా ఆగస్టు 15 వరకూ అందుబాటులో ఉండవచ్చని తెలుస్తోంది. అమెజాన్ ఈ సేల్ సమయంలో ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలపై 80 శాతం వరకు తగ్గింపు అందుబాటులో ఉంటుంది. ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్‌లు, టీడబ్ల్యూఎస్, స్మార్ట్‌వాచ్‌లు తదితరాలు ఇందులో ఉన్నాయి. అనేక ఉత్పత్తులపై తగ్గింపు లభిస్తుంది. అమెజాన్ సేల్ సమయంలో స్మార్ట్‌ఫోన్‌లపై 40 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. ఇక్కడ మీరు స్మార్ట్‌ఫోన్‌లు, మొబైల్ ఉపకరణాలను చౌకగా కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా పొందుతారు. స్మార్ట్‌ఫోన్‌లపై కూడా భారీ తగ్గింపు ఉండే అవకాశం ఉంది. అమెజాన్ సేల్ సమయంలో మీరు %గూజ%, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్‌లపై 65% వరకు తగ్గింపు పొందుతారు. ఇక్కడ మీరు గృహోపకరణాలపై భారీ తగ్గింపు పొందుతారు. అమెజాన్ సేల్ కింద ఇల్లు, వంటగది, అవుట్‌డోర్ కేటగిరీ ఉత్పత్తులపై 50% వరకు తగ్గింపు అందించే అవకాశం ఉంటుంది.



## ఈ వ్యాపారంతో నెలకు లక్షలాది రూపాయల ఆదాయం



మీరు మీ ఉద్యోగంతో విసుగు చెందితే మీరు వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే మీకు మంచి వ్యాపార ఆలోచనను అందిస్తున్నాము. ఇది భారీ ఆదాయాన్ని తెచ్చే వ్యాపార ఆలోచన. త్వరలో మీరు లక్షాధికారి అవుతారు. ప్రస్తుతం కలబందకు డిమాండ్ రోజురోజుకు వేగంగా పెరుగుతోంది. ఇది సౌందర్య ఉత్పత్తులలో, ఆయుర్వేద మందులలో ఉపయోగించబడుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు అలోవెరా జెల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చు. అలోవెరా జెల్ వడదెబ్బ, నొప్పికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. చాలా రకాల అలోవెరా క్రీములు మార్కెట్లోకి రావడం మొదలయ్యాయి. అలోవెరా జెల్ ఆహార పరిశ్రమ, సౌందర్య, ఔషధ పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. అలోవెరా జెల్ చాలా ప్రత్యేకమైన ఉత్పత్తి. ఇది కలబంద ఆకుల నుండి తయారు చేయవచ్చు. అలోవెరా జెల్ సాధారణంగా చర్మ సంరక్షణ ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో దీని మార్కెట్ రోజురోజుకూ పెరుగుతోంది.

**అలోవెరా జెల్ తయారీ యూనిట్ ధర...**

ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఒక నివేదికను సిద్ధం చేసింది. ఈ నివేదిక ప్రకారం దీని ప్రాజెక్ట్ వ్యయం రూ.24.83 లక్షలు. ఉపశమనం కలిగించే విషయం ఏమిటంటే, మీరు కేవలం రూ.2.48 లక్షలు మాత్రమే పెట్టుబడి పెట్టాలి. మిగిలిన డబ్బును లోన్ ద్వారా పొందవచ్చు. మీకు రూ. 19.35 లక్షల టర్మ్ లోన్ లభిస్తుంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం రూ. 3 లక్షలు ఫైనాన్స్ చేయబడుతుంది. ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి, మీరు జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఉద్యోగ్ ఆధార్ నమోదు, ఉత్పత్తి బ్రాండ్ పేరు, అవసరమైతే మీరు దానిని ట్రేడ్‌మార్క్ కూడా పొందవచ్చు. వ్యాపారం కోసం లోన్ మీరు ప్రభుత్వం నుండి ముద్ర లోన్ సహాయం తీసుకో వచ్చు.

**అలోవెరా జెల్ తయారీ యూనిట్ నుండి సంపాదన**

మీరు ఈ వ్యాపారం నుండి ఏటా రూ. 13 లక్షల వరకు సులభంగా సంపాదించవచ్చు. మొదటి సంవత్సరంలో దాదాపు రూ.4 లక్షల లాభం ఉండవచ్చు. దీని తర్వాత ఈ లాభం వేగంగా పెరుగుతుంది. అలోవెరా జెల్ ప్రపంచ మార్కెట్ కూడా రోజురోజుకు పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో అలోవెరా జెల్ తయారీ వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది.

## షాకిచ్చిన బంగారం ధర.. తులం ఎంత పెరిగిందంటే?



భారతదేశంలో బంగారం రిటైల్ ధర, వినియోగదారులకు యూనిట్ బరువుకు తుది ధరను ప్రతిబింబిస్తుంది. బంగారాన్ని కేవలం ఆభరణంగానే కాకుండా పెట్టుబడిగా చాలామంది భావిస్తుంటారు. అందుకే ప్రతిరోజూ బంగారం ధరపై ఎక్కువమంది ఆసక్తి చూపిస్తుంటారు. అయితే, గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర ఒక్కసారిగా తగ్గుముఖం పడుతోంది. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత తులం బంగారం ధర రూ. 10 వేల వరకు తగ్గడంతో బంగారం కొనే వాళ్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ రోజు (మంగళవారం) జులై 30, 2024 బంగారం, వెండి ధరలలో స్వల్ప పెరుగుదల ఉంది. మంగళవారం మార్కెట్ ప్రారంభమైన వెంటనే బంగారం ధర రూ.10 పెరిగింది. అదే సమయంలో వెండి ధరలో రూ.100 పెరుగుదల నమోదైంది. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం? ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం, ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ. 69,170లుగా నమోదైంది. సోమవారం గురించి మాట్లాడితే, బంగారం రూ. 69140ల వద్ద ముగిసింది. అలాగే, వెండి ధరలో పెరుగుదల కనిపించింది. ఈరోజు వెండి ధర రూ.100 పెరిగింది. కాగా, బంగారం, వెండి సహా పలు ఉత్పత్తులపై ప్రభుత్వం ఇటీవల కస్టమ్స్ సుంకాన్ని తగ్గించిన సంగతి తెలిసిందే. దిగుమతి చేసుకున్న బంగారంపై భారతదేశం ఆధారపడటం దేశీయ ధరలను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఇది ప్రపంచ ధోరణులను దగ్గరగా ప్రతిబింబిస్తుందనడం లో ఎలాంటి సందేహం లేదు.

**భారతదేశంలో బంగారం రిటైల్ ధర..**

దేశరాజధాని న్యూఢిల్లీలో ఆదివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 63,560లు ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 69,320ల వద్ద కొనసాగుతోంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.63,410లు ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 69,170 లుగా నమోదైంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 64,140కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 69,970ల వద్ద కొనసాగుతోంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 63,410లు కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 69,170 వద్ద కొనసాగుతోంది.

**తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే..**

హైదరాబాద్‌లో ఆదివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 63,410గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 69,170 వద్ద కొనసాగుతోంది. అలాగే విజయవాడతో పాటు, విశాఖపట్నంలోనూ 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 63,410లు, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 69,170లుగా నమోదైంది.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

ఆదివారం వెండి ధరల్లోనూ ఎలాంటి మార్పు కనిపించలేదు. దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు ముంబయి, పుణెలో కిలో వెండి ధర రూ. 84,400కి చేరింది. అలాగే చెన్నై, హైదరాబాద్, కేరళ, విజయవాడ, విశాఖలో అత్యధికంగా కిలో వెండి ధర రూ. 88,900ల వద్ద కొనసాగుతోంది.

## సింగిల్ చార్జ్‌పై ఏకంగా 966కిలోమీటర్ల రేంజ్..

### -శామ్సంగ్ సరికొత్త బ్యాటరీ ఆవిష్కరణ




ఎలక్ట్రిక్ వాహనాల తయారీ దారులకు శామ్సంగ్ అధికపోయే శుభవార్త చెప్పింది. ఈ కంపెనీ అత్యంత సమర్థవంతమైన సాలిడ్ స్టేట్ బ్యాటరీ విడుదల చేయనుంది. దీనిలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ముఖ్యంగా 600 మైళ్ల రేంజ్ కలిగిన వాహనాలకు బాగా ఉపయోగపడుతాయి. ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులకు అధిక శక్తి సాంద్రత కలిగిన ఘన స్థితి బ్యాటరీని సామ్సంగ్ రూపొందిస్తుండంతో ఈవీ మార్కెట్ లో అనేక మార్పులు వచ్చే అవకాశం ఉంది.

**సియోల్‌లో ప్రదర్శన**

సియోల్ లో ఇటీవల జరిగిన ఎస్ఎన్ఈ బ్యాటరీ డే ఎగ్జిబిషన్‌లో సామ్సంగ్ తన సరికొత్త బ్యాటరీ సాంకేతికతను ప్రదర్శించింది. సాలిడ్ స్టేట్ బ్యాటరీల మొదటి బ్యాచ్ ను ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులకు పంపిణీ చేసినట్టు తెలిపింది. వాటిని సుమారు ఆరు నెలల పాటు పరీక్షించామని కూడా వెల్లడించింది.

**సాలిడ్ స్టేట్ బ్యాటరీ**

సామ్సంగ్ సాలిడ్ స్టేట్ బ్యాటరీ ప్యాక్ లపై ఈవీ తయారీదారులు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే ఇవి చిన్నవిగా, తేలికగా ఉండడంతో పాటు ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో వినియోగిస్తున్న వాటికంటే చాలా సురక్షితంగా ఉంటాయి. అయితే వీటిని ఉత్పత్తి చేయడం కూడా ఖరీదుతో కూడకూన్నదే. ఈ నేపథ్యంలో సాలిడ్ స్టేట్ బ్యాటరీలను మొదట సూపర్ ప్రీమియం ఈవీ విభాగంలోకి ఉపయోగిస్తారు. అంటే సింగిల్ చార్జిపై 600 మైళ్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించగల లగ్జరీ ఎలక్ట్రిక్ కార్లకు వాడతారని తెలుస్తోంది.

**మంచి పనితీరు**

సామ్సంగ్ ఆక్సైడ్ సాలిడ్ స్టేట్ బ్యాటరీ సాంకేతికత చాలా బాగుంది. దాదాపు 500 డబ్ల్యూ/కేజీ శక్తి సాంద్రత కలిగి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న మేజర్ ఈవీ బ్యాటరీల సాంద్రత కంటే ఇది దాదాపు రెట్టింపు. అవి ఇప్పటికే సింగిల్ చార్జిపై 300 మైళ్ల కంటే ఎక్కువ దూరం ఈవీలు ప్రయాణిస్తున్నాయి. కాబట్టి సామ్సంగ్ ఆక్సైడ్ సాలిడ్ స్టేట్ బ్యాటరీ తో 600 మైళ్లు ప్రయాణించడం పెద్ద సమస్య కాదు. కానీ ఉత్పత్తి ఖర్చులే సమస్యగా మారుతాయి. కాగా.. టయోటా, సామ్సంగ్ రెండూ కంపెనీలూ 2027లో భారీ సాలిడ్ స్టేట్ బ్యాటరీ ఉత్పత్తిని ప్రారంభిస్తామని తెలిపాయి. ముఖ్యంగా టయోటా తన లెక్సస్ బ్రాండ్ ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లలో ముందుగా వాటిని ఇన్‌స్టాల్ చేస్తామని తెలిపింది.

## విద్యార్థులకు అన్న వితరణ




**సుల్తానాబాద్, జులై 30 (నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోనిమానసిక వికాస పునరావా స కేంద్రంలో విద్యార్థులకు లైన్స్ క్లబ్ శ్రేణులు అ న్నదానం నిర్వహించారు.ఈ మేరకుమంగళవా రం లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యం లో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేనిబాబురావుపుట్టినరోజునుపురస్క రించుకొని జిల్లా గవర్నర్ పిలుపు మేరకు విక లాంగుల పునరావాస కేంద్రంలోని చిన్నారులకు అన్న దానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కో- ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడు తూ బాబురావు లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేద లకు,బడుగు బలహీన వర్గాలకు తన సొంత డ బ్బును విరాళంగా అందజేసి అనేక సేవా కార్యక్ర మాల ద్వారా సమాజ అభ్యున్నతికి తోడ్పాటు నందిచారని,భవిష్యత్తులోమరిన్ని ఉన్నత పద వులు చేపట్టి పేద ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించి కోరుతూ జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ జూలూరి అశోక్,పిట్టల వెంకటేశం,పూసాల సాం బమూర్తి,కోడూరి సతీష్ కుమార్, ఆదెపు సదా నందం,పల్ల అనిల్ కుమార్,చకిలం వెంకటేశ్వ ర్లు,నాగమల్ల ప్రశాంత్ కుమార్,కోడూరి వెంక టేశం,ఏనుగు నరేందర్ రెడ్డి,తమ్మనవేని సతీష్ కు మార్,సామాజిక వేత్త తుమ్మరాజ్ కుమార్, చిన్నారులతో పాటు వికాస కేంద్రం బాధ్యులు బండపల్లి శ్రీనివాస్,సరస్వతి తదితరులు పా ల్గొన్నా రు.

## కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటలు రద్దు చేయాలి

**-సిపిఎం జిల్లా నాయకుడు మోదుంపల్లి శ్రావణ్, పాక మహేష్**

**-బస్సు యాత్ర విజయవంతం చేయాలని గోడపత్రికలు ఆవిష్కరణ**



**సుల్తానాబాద్, జూలై 30 (నినాదం న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటలు ర ద్దు చేయాలి అని సిపిఎం జిల్లా నాయకుడు మో దుంపల్లి శ్రావణ్,పాక మహేష్ కోరారు.ఈ మేర కు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సీపీఎం పార్టీ పెద్దపల్లి జి ల్లా కమిటీ ఆధ్వర్యం లో తెలంగాణ లోని బొగ్గు బ్లాకు లు సింగరేణికి కేటాయించాలని,బొగ్గు వే లాన్ని రద్దు చేయాలని జులై 29 నుండి ఆగస్టు 5 వరకు సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర విజయ వంతం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను వేలం రద్దు చేయాలని కోరారు.తెలంగాణలో బొ గ్గ బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాట రద్దుచేసి కార్మికులను ఆదుకోవాలని పే ర్కొన్నారు.అలాగే సింగరేణి బొగ్గు బ్లాకుల సా ధన కోసం జులై 29 నుండి ఆగస్టు 5 వరకు జరి గే సింగరేణి పరీరక్షణ యాత్ర బస్సు యాత్రను జయప్రదం చేయాలని ప్రజలను, కార్మిక వర్గాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జిల్లాల ప్రశాంత్ నాయకులు పాకా మహేష్,న్యాతరి రమేష్,సురేష్,మల్లేష్, అంజయ్య,శ్రీనివాస్,సంజీవ్,ముత్యం వినోద్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని జూలై 30( నినాదం న్యూస్):**
ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మంథనిలోని కెడిసిసి బ్యాంకులో స్వాగత, వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. మంథని బ్రాంచ్ నుంచి మేడిపల్లి బ్రాంచ్ కు బదిలీపై వెళ్తున్న మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ ను, ముత్తారం బ్రాంచ్ నుంచి మంథని బ్రాంచ్ కు బదిలీపై నూతనంగా వచ్చిన మేనేజర్ కొంకటి ఉదయశ్రీలను మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, సంఘం, బ్యాంక్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, లెక్కల కిషన్ రెడ్డి, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, బ్యాంక్ డీఈ దిలీప్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీంఖాన్, సంఘం, సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన



**ధర్మారం జూలై 30 ( నినాదం న్యూస్) :**
ధర్మారం మండల కేంద్రంలో గల సాధన ఇంటర్మీడియట్ కాలేజి లో పెద్దపల్లి సీఐ ఆర్ కృష్ణ ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా పోస్ట్ ల గురించి మరియు మత్తు పదార్థాల వల్ల వచ్చే దుష్ప్రభావాల గురించి విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఈరకంగా చెడిపోవడం చాలా బాధాకరమని ఆయన ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, అధ్యాపకులు, 100 మంది విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- **క్రైస్తవుల మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేయాలి**
- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారికి, రామగుండము పోలీస్ కమీషనర్ లకు మంచిర్యాల జిల్లా పాస్టర్లు వినతి**





**మంచిర్యాల టౌన్ జూలై 30 (నినాదం న్యూస్):**
మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి, క్రైస్తవులు మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి , రామగుండము పోలీస్ కమీషనర్ సిపి శ్రీనివాసులు, మంచిర్యాల జిల్లా పాస్టర్లు అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందించారు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా మాధ్యమాల్లో అనేకమైన మత వివాదాలు, మత విమర్శలను జరుగుతున్నాయని, ఒకరి మీద మరొకరు భయంకరంగా విమర్శస్తూ మత శక్తులు ఉన్మాదంగా క్రైస్తవ మతాన్ని క్రైస్తవులను విమర్శిస్తూ క్రైస్తవుల మనో భావాలను కించపరుస్తున్నారని, యూట్యూబ్ ఛానల్స్, ఫేస్ బుక్ అనేకమైన మీడియా మాధ్యమాల ద్వారా కించపరుస్తూ దూషిస్తూ క్రైస్తవులను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ మత విశ్వాసాలను శివ శక్తి ఛానల్, ఇంకా కొన్ని మాధ్యమాల ద్వారా బైబిల్ ను విమర్శిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మతాల మధ్య రెచ్చ గొట్టే విధంగా మాట్లాడుతూ గొడవలు చేయాలని కుట్రలు చేస్తూ భయా%శీ%దోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, రక్షణ కల్పించి తగు న్యాయం చేయాలని, ఎవరి మతాన్ని, గ్రంధాల మీద ఎవరూ విమర్శించకుండా ఒకవేల అదే విధంగా చేస్తే ఆ ఛానల్స్ ను నిలిపివేయాల్సిందిగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పాస్టర్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ శ్యామ్యూల్, ఉపాధ్యక్షులు కే ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఏసుదాస్, మండల ఇంచార్జి రాజేష్, టీపీఎఫ్టీ ప్రెసిడెంట్ మ్యాతువ్ ఎం జార్జ్, జనరల్ సెక్రటరీ బి జోషి, కో ఆప్షన్ నెంబర్ అనీల్ కుమార్, నాయకులు ముత్తినేని రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి



**మంథని జూలై 30 (నినాదం న్యూస్):**
గ్రామాల్లో ప్రశాంతత వాతావరణం నెలకొల్పాలని మంథని సిఐ రాజు గౌడ్ కోరారు.ముత్తారం మండలం కాసర్లగడ్డ వద్ద ప్రజలతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. అక్రమ దందాలు ఎవరైనా కొనసాగిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని సూచించారు. యువత చెడు మార్గంలో కాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో దొంగతనాల నివారణకు సిసి కెమరాలనుఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ చట్ట పరధిలో సమస్యలు పరిష్కరిస్తూ పోలీసులు నమ్మకం భరోసా కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తదితరులున్నారు.

## పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్త వహించాలి



**బెల్లంపల్లి జులై 30 (నినాదం న్యూస్):**
మందమర్రి పట్టణంలో పగలు,రాత్రివేళల్లో వీధులలో,ప్రధాన రహదారులపై సంచరిస్తున్న పశువులను సంబంధిత యజమానులు తమ తమ ఇండ్లలో నిర్బంధించుకోవాలని లేనిపక్షంలో సంబంధిత బంజర్ దొడ్లకు,గోశాలలకు తరలించి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మంగళవారం మందమర్రి ఎస్సై రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మెయిన్ రోడ్డు,సిగ్నల్ పాయింట్ లు,పట్టణ విధులలో,అదేవిధంగా అందుగులపేట,బురదగూడెం దగ్గర హైవే ప్రధాన రోడ్లపై నిత్యం ఆవులు,ఎద్దులు సంచరిస్తున్నాయని ఈ పశువుల వలన వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,రోడ్లపై పశువులు ఉండటం వలన రోడ్డు ఆక్సిడెంట్లు జరిగి వాహనదారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదాలు ఉన్నాయని, తద్వారా ఆవాహన దారుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఉంటాయని తెలిపారు.నిత్యం ప్రధాన రోడ్లపై పశువులు నిద్రించడంతో ఇప్పటికే చాలా రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని,ఆవులు,ఎద్దుల యజమానులు వాటిని తమతమ ఇండ్లలో కట్టేసుకోవాలని,లేనియెడల మున్సిపాలిటీ అధికారుల సహకారంతో గోశాలలకు,బంజరు దొడ్లలలోకి తరలించబడతాయని తెలిపారు.కాగా ఇలా రోడ్లపై నిద్రించే పశువుల వలన ఏదైనా రోడ్డుప్రమాదం జరిగితే వాటి యాజమానుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

**సిర్పూర్, జూలై 30(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జూగాది రావు, ఎస్సై దీకొండ రమేష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. సిర్పూర్ -టి మండలం లోని రుద్రారం గ్రామ శివారు లో గల రషీద్ కి చెందిన భారత్ పౌల్ట్రీ ఫారం నందు గల ఖాళీ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా దాదాపు 12 ట్రాక్టర్ ల ఇసుక డంప్ చేసి ఉందని తెలిపారు. యస్. ఐ దీకొండ రమేష్, సిర్పూర్ -టి మండల రెవెన్యూ అధికారి జూగాది రావ్ కలిసి మండలంలో తనిఖీలు చేపట్టారు. భారత్ పౌల్ట్రీ ఫారం లో ని ఖాళీ స్థలములో ఇసుక నిలువలు దంపు చేసి ఉన్నాయని, దాదాపు 12 ట్రాక్టర్ ట్రిప్పులు ఒకే చోట కుప్ప వేసి ఉందని, దీనికి ఎలాంటి అనుమతులు లేవని వారు తెలిపారు. సరైన ఆధారాలు లేనందున రెవెన్యూ అధికారులు పోలీస్ లతో కలిసి జప్తు చేసి, తదుపరి చర్య ల గురించి తగు విచారణ చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఇసుక



అక్రమంగా రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయని తహసిల్దార్ మరియు పోలీస్ లు హెచ్చరించారు.

## వరి సాగుకు సాగర్ ఎడమ కాలువ నీటిని వెంటనే విడుదల చేయాలి



**మునగాల,జులై 30 (నినాదం న్యూస్):**
మునగాల మండల పరిధిలో వానాకాలం సీజన్ ప్రారంభమవటంతో ఈ ప్రాంత రైతులు, నారు నల్లతో మల్లతో పాటు,నాట్ల కొరకు వెంటనే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని మునగాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ మంగళవారం ప్రభుత్వాన్ని ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.... కృష్ణ నది పరిధిలో ఉన్న అన్ని ప్రాజెక్టులు నిండి దిగువకు నీటిని విడుదల చేస్తున్న సందర్భంలో సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతాంగానికి ఖరీఫ్ పంటకు తక్షణమే నీటిని విడుదల చేయాలి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద ఉన్న సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న... సాగర్ కాలవ తూములను బంద్ చేసి కింద ఉన్న ఖమ్మం నకు త్రాగునీటి పేరా నీటిని తరలించి వరి సాగు రైతులనకు తీవ్ర నష్టం చేశారని.... ఈ ప్రాంత రైతులు ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగు అంటటంతో బోర్లు బావులు ఎండిపోయాయని... ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి తీవ్ర స్థాయిలో ఉందని ఇది గమనించకుండా ఈ ప్రాంత రైతులను మభ్యపెట్టి,ఎండబెట్టి ఈ జిల్లా మీదుగా ఖమ్మం జిల్లాకు నీటిని తరలించటం చాలా అన్యాయమని, ఈ జిల్లా వాసులు కోటి ఆశలతో ఖరీఫ్ సీజన్ సాగుకు ఎదురుచూస్తున్నారని, ప్రాజెక్టులోకి పైన వరద వస్తున్నందున శ్రీశైలం నుండి సాగరకు నీటిని వదులుతున్నందున కొద్ది మోతాదు లోనైనా రైతులకు నీటిని తక్షణమే విడుదల చేయాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా రైతు రుణమాఫీ కూడా అర్హులైన రైతులకు చాలామంది అర్హుల జాబితాలో పేరు లేనందున అధికారులు స్పందించి అర్హులైన రైతులందరికీ తక్షణమే రుణమాఫీ వర్తించ చేయాలని డిమాండ్ చేశారు, ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా కింద 15 వేల రూపాయలను తక్షణమే రైతుల ఖాతాలోకి పెట్టుబడి సహాయంగా అందించాలని కోరారు.

# సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది ముందస్తు అరెస్ట్



**భీమదేవరపల్లి జూలై 30 (నినాదం న్యూస్) :**
విద్యాశాఖ లోని ఎస్ ఎస్ ఏ (సమగ్ర శిక్ష అభియాన్ ) ఐక్యా కార్యా చరణ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రము లో ఉన్న 19000 మంది ఉద్యోగులు జూలై 30 మంగళ వారం అసంబ్లీ ముట్టడి కి బయలు దేరడం జరిగింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఎక్కడి వారిని అక్కడే ముందస్తు ఆరెస్ట్ చేయడం జరిగింది వీరి ప్రధాన డిమాండ్ విద్యా శాఖలో విలీనం చేయడం, ఏం టి ఎస్ (మినిమమ్ టైమ్ స్కేల్ ) ఇవ్వడం గత సంవత్సరం తెలంగాణ పి సి సి అధ్యక్షుని హెూదాలో ముఖ్య మంత్రి వరంగల్ ధర్నా చౌక్ కి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీ ఉద్యోగాలు రెగ్యులర్ చేస్త అని మాట ఇవ్వడం జరిగింది ఇట్టి ముందస్తు అరెస్ట్ నీ జే ఏ సి మండల కన్వీనర్ శాగంటి మహేందర్ తీవ్రంగా కండించడం జరిగింది అరెస్ట్ అయినా వారిలో బి.రాజన్ నాయక్, సంజీవ్, ఎస్ రఘు, పి. భాస్కర్, ఉన్నారు.

## కార్యదర్శికి ఘన సన్మానం



**మంథని జూలై 30 (నినాదం న్యూస్):**
ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా సుమారు మూడు సంవత్సరాల పాటు కార్యదర్శిగా విధులు నిర్వహించిన స్వప్న ని నూతన కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నూతన గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్,కరోబార్ ప్రభాకర్, అంగన్వాడీ టీచర్లు రజిత, మధుమతి, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, సిఎ బొమ్మిడి శిరీష,ఎలక్ట్రిషన్ రవీందర్ గౌడ్, డ్రైవర్ రత్న రాజ్ కుమార్, పంపు డ్రైవర్ బండారి చిన్నయ్య, పద్మ, సారయ్య, తోపాటు ఆశ వర్కర్లు, తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో రైతులకు రెయిన్ కోట్లు పంపిణీ



**గోదావరిఖని జూలై 30 (నినాదం న్యూస్):**
రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలంలో ఎమ్మెల్యే సతీమణి, ఖాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ పంట పొలాల్లో రైతులతో మమేకమయి వారి బాగోగులు, కష్టసుఖాలు తెలుసుకొని విషయం తెలిసిందే. రైతు సోదరీమణుల విజ్ఞప్తి మేరకు మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో రెయిన్ కోట్ల పంపిణీ కు శ్రీకారం చుట్టారు. ఈ రోజు ఉదయం బసంత్ నగర్, తక్కలపల్లి, గుడి పల్లి పంట పొలాల్లో రైతులతో మమేకమయ్యాక, జయ్యారం పంట పొలాల్లో నాట్లు నాటుతున్న రైతు సోదరీ మనులకు కలిసి రెయిన్ కోట్లు పంపిణీ చేసిన మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, రైతులు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు

## రోడ్డు పై వరి నాటు వేసి నిరసన తెలిపిన మహిళలు



**సుల్తానాబాద్, జూలై 30 (నినాదం న్యూస్):**
రోడ్డుపై వరి నాటు వేసి బిఆర్ ఎస్ మహిళా శ్రే ణులు నిరసన తెలిపారు.మంగళవారం సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎనిమిదో వా ర్డులో ఇంటిముందుబురదమయం,గుంతలు ప డ్డ ఎవరూ పట్టించుకునే నాథుడు లేరని 8 వార్డ్ మహిళలు రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపా రు.బిఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు.8 వా ర్డు లో రోడ్ల దుస్థితిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మున్సిపల్ అధికారులు పట్టించుకోని సుల్తానాబాద్ అభివృద్ధికి తోడ్పడాలని వార్డు ప్ర జలు కోరుతున్నారు.

## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

**మంచిర్యాల టౌన్ జూలై 30 (నినాదం న్యూస్ ):**
మంచిర్యాల పట్టణ ప్రాంతంలో తహసిల్దార్ కార్యాలయంలో సాధారణ బదిలీల్లో భాగంగా కార్యాలయంలో విధులు నిర్వర్తించిన తహసిల్దార్ కరమకొండ రమేష్ బదిలీపై రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఏవోగా నియమించబడ్డారు.ఆయన స్థానంలో తహసీల్దార్ రహతుల్లా హుస్సేన్ కు విధులు కేటాయించారు. బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రఫతుల్లా హుస్సేన్ ఆయన పరిధిలో గల ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని తెలపడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ కి కార్యాలయ సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

## రుణమాఫీతో రైతన్నలకు ఆర్థికంగా చేయూత..

- లక్షన్నర రుణమాఫీతో 7లక్షల మంది రైతులకు లబ్ది
- దొంతి గోపి, 30వడివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
- ఆరెపెల్లి మోహన్, మాజీ ఎమ్మెల్యే



**కరీంనగర్, జులై 30(నినాదం న్యూస్):** వరంగల్ రైతు డిక్లరేషన్ వేదికగా రెండు లక్షల రుణమాఫీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష న్నర లోపు రుణాలు మాఫీ ప్రారంభించిన సందర్భంగా నగరంలోని 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి ఆధ్వర్యంలో మారుతినగర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జోనల్ ఇన్చార్జి మాచర్ల ప్రసాద్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ కుమార్ తదితరులు హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభి షేకం చేయడంతో పాటు, టపాసులు కాల్చి, డివిజన్ వాసులకు మితాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరెపెల్లి మోహన్ మాట్లాడుతూ, దాదాపు 7వేల కోట్ల రూపాయలు కేటాయించి నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించిన లక్ష న్నర రుణాల మాఫీతో 7లక్షల మంది రైతులు లబ్ది పొందనున్నారని, ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృషించనుందని, గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసి వారు మాత్రం లాభ పడ్డారని దుయ్యబట్టారు. పార్టీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలనే ఆలోచనతో డివిజన్ లో కార్యక్రమాన్ని చేపట్టిన అధ్యక్షుడు దొంతి గోపి ని నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి బాబు, నాయకులు మహమ్మద్ అమీర్, వంగల విద్యాసాగర్, కీర్తి కుమార్, మాదాసు శ్రీనివాస్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ






**మంచిర్యాల టౌన్ జూలై 30 (నినాదం న్యూస్)** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి జ్వరాలతో బాధపడుతున్న రోగుల వివరాలను తెలుసుకొనడం జరిగినది.ఎన్నిరోజుల నుండి జ్వరం వస్తుంది రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి తెలుసుకొని తగు సూచనలను అవగాహనను చేపట్టడం జరిగినది. అదేవిధంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్యాధికారులు ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ మున్సిపల్ పంచాయతీరాజ్ ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకొని వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరడమైనది జిల్లాలోని పారామెడికల్ సిబ్బంది, వైద్యులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి రోగులను గుర్తించి చికిత్స చేయాలని ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదయ్యే రోగుల వివరములను ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని పరిసరాల పరిశుభ్రత ఇంటిపక్కల శుభ్రత ప్రతి వారం ఫ్రైడే ఫ్రైడే చేయాలని ప్రతిఇంటి వారు సెలవురోజున వారి ఇంటి చుట్టూ ఇంట్లో నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని ప్రతిఒక్కరూ దీంట్లో భాగస్వామ్యం కావాలని అప్పుడే మనం ఈ సీజన్లో వచ్చే వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మూర్తి బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

- రైతువేదికలో సంబరాలు చేసుకున్న రైతులు
- త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ కూడా చేస్తాం
- హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్

**జమ్మికుంట, జులై 30 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని ఆ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ వొడితల అన్నారు. మంగళవారం ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ క్యాంప్ లోని రైతు వేదికలో రుణమాఫీ వేడుకలలో పాల్గొన్న రైతుల ను ఉద్దేశించి ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ రైతులకు శుభాకాంక్షలు చెప్పారు. రైతులకు రెండో విడతలో రూ.1లక్ష 50 వేలు మాఫీ చేసినట్టు తెలిపారు. ఆగస్టు 15 లోపల మూడో విడత 2లక్షల రుణమాఫీ కూడా చేస్తామని రైతు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన తెలిపారు. హుజురాబాద్ రైతు వేదికలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి సందేశంను టీవీ మానిటర్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్ చార్జి మిడిదొడ్డి రాజు, మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, కొలిపాక శంకర్ సందమల్ల బాబు మహిళా విభాగం



నాయకురాలు లంక దాసరి లావణ్య సమ్మెట సంపత్ సదానందం నేరెళ్ల మహేందర్ గౌడ్ తాళ్లపల్లి రమేష్ బండారి సదానందం సొల్లు దశరథం కుమారస్వామి సొల్లు సునీత ఎండి తౌసిఫ్ గంటా కిరణ్ రెడ్డి ఎర్ర నాగరాజు గడ్డం రాఘవేంద్ర సందీప్ రెడ్డి ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాటం చేసింది పొన్నం ప్రభాకర్

- తెలంగాణ వాదులపై రాళ్లు రువ్విన చరిత్ర కౌశిక్ రెడ్డిది
- అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై విరుచుకుపడ్డ మంత్రి



**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, జూలై 30 (నినాదం న్యూస్)** మంగళవారం రాష్ట్ర శాసనసభలో మంత్రి పొన్నం ప్రభాకర్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. శాసనసభలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్క ను మంత్రి పొన్నం ప్రభాకర్ ను సీఎం రేవంత్ రెడ్డి పై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండగా అడ్డుకున్న మంత్రులు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడే విధానం నేర్చుకోవాలని మంత్రులకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాలని ఒక మహిళా మంత్రిని ఉద్దేశించి మాట్లాడిన తీరు మంచిగా లేదని చెప్పడంతో కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్క కు క్షమాపణ చెప్పారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ ద్రోహి ని టిఆర్ఎస్ పార్టీలో చేర్చుకొని అందలమెక్కించిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. మానుకోట లో తెలంగాణ వాదుల పై రాళ్లు విసిరిన చరిత్ర ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ది అని దుయ్యబట్టారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతానని భయంతో కుటుంబాన్ని అడ్డం పెట్టుకొని మాకు ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను బెదిరించి గెలిచిన కౌశిక్ రెడ్డి నీకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదని వారు మండిపడ్డారు. మంగళవారం శాసనసభలో మంత్రులందరూ కూడా కౌశిక్ రెడ్డి పై మంగళవారం శాసనసభలో విరుచుకుపడ్డారు.

## నాణ్యమైన విద్య అందించాలి

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 30(నినాదం న్యూస్ )** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని కెరమెరి మండలం హట్టిలో ఆశ్రమ ఉన్నత పాఠశాల, అనార్పల్లి (బి) లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయుల అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, పౌష్టిక ఆహారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ప్రతిరోజు మెను ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగు నీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, వార్షిక పరీక్షలలో ఉన్నతమైన మార్కులు సాధించేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. విధులు సక్రమంగా నిర్వహించనందున అనార్పల్లి పి.జి ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ



పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సినిమా నినాదం

## తంగలాన్ చిత్రీకరణలో చర్మ సమస్యలు

### అనుభవాలను వివరించిన మాళవిక

పా.రంజిత్ దర్శకత్వంలో చియాన్ విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' చిత్రంలో నటించడం వల్ల చర్మ వ్యాధుల బారిన పడినట్టు మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ తెలిపారు. బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా.. దర్శకుడు పా.రంజిత్ కు చెందిన నీలం ప్రొడక్షన్‌తో కలిసి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో తెరకెక్కించారు. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ బంగారు గనుల్లో పనిచేసే తమిళ కూలీల ఇతివృత్తంతో పీరియాడికల్ మూవీగా దర్శకుడు పా.రంజిత్ రూపొందించారు. ఈ సినిమా నిర్మాణంలో ఎదురైన అనుభవాలను మాళవిక మోహనన్ తాజాగా వివరించారు. 'ఈ మూవీలో వైవిధ్యభరితమైన పాత్రలో నటించాను. వేషధారణ కూడా అలాగే ఉంటుంది. ప్రతి రోజూ మేకప్ వేసుకునేందుకు కనీసం నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టేది. ఎర్రటి ఎండల్లో ఈ సినిమా షూటింగ్ జరిగింది. సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే నేత్ర సమస్యలతో పాటు చర్మవ్యాధులతో ఇబ్బంది పడ్డాను. దీనికి కారణం.. మండిపోయే ఎండలు. పాత్ర కోసం వాడిన దుస్తులు. వేసిన మేకప్. దాదాపు ఐదారు మంది స్కిన్ స్పెషలిస్టుల (వైద్యులు)ను సంప్రదించాల్సి వచ్చింది' అంటూ మాళవిక మోహనన్ ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తనకు ఎదురైన అనుభవాలను వివరించారు.

## తెలుగులో శ్రీలీల దూకుడు

తెలుగు నాట వరుస భారీ సినిమాలతో దూసుకుపోతోంది అచ్చ తెలుగు సోయగం శ్రీలీల ఈ యేడు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ముద్దగుమ్మ ఈమధ్య సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి తన ఎడ్యుకేషన్ పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో సెలవు లభించినప్పుడల్లా విహార యాత్రలు చేస్తోంది. ప్రైవేట్ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటోంది. తాజాగా శ్రీలీల ఓ మ్యాగ్జిన్ కోసం బంగారు వర్ణం డ్రెస్‌లో దర్శనమిచ్చి అహుతులను షాక్‌కు గురి చేసింది.ఇంతకుముందు కన్నా కాస్త గ్లామర్‌ను జత చేసి హొయలు పోతూ తన అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



## గద్దర్ అవార్డులపై టాలీవుడ్ మౌన్

### సిఎం రేవంత్ రెడ్డి అసహనం



తెలుగు చలనచిత్ర పరిశ్రమ టాలీవుడ్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గద్దర్ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి స్పందన లేకపోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ కొత్త కార్యక్రమాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలనే దానిపై అభిప్రాయాన్ని, సూచనలను అందించాలని తెలుగు చిత్ర పరిశ్రమను సీఎం రేవంతరెడ్డి కోరారు. అయితే ఈ విషయంపై సినీ పరిశ్రమ మౌనంగా ఉందని ఆయన అన్నారు.ప్రముఖ తమిళ రచయిత, ఉద్యమకారుడు శివశంకరికి 'విశ్వంభర డాక్టర్ సి. నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం' ప్రదానం సందర్భంగా రేవంత రెడ్డి కామెంట్స్ చేశారు. 'తెలుగు చిత్ర పరిశ్రమలో చేసిన కృషికి, విజయాలకు గౌరవంగా గద్దర్ అవార్డులను ప్రకటించాం. దీనిపై కార్యచరణ సిద్ధం చేయమని పరిశ్రమను కోరాం. సినీ పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం బాధాకరం' అని ముఖమంత్రి అన్నారు.



## థగ్‌లైఫ్‌లోకి నాజర్, అభిరామి

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే ఇందులో బడా స్టార్స్ నటిస్తుండగా.. తాజాగా మరో ఇద్దరూ నటీనటులు భాగమయ్యారు.నటుడు నాజర్,అభిరామి ఈచిత్రంలో నటించనున్నట్లు తెలుపుతూ రాజ్‌కమల్ ఫిల్మ్స్, మద్రాస్ టాకీస్ సంస్థలు పోస్టర్లు షేర్ చేశాయి. కమల్‌హాసన్ చిత్రంలో మరోసారి భాగం కావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని అభిరామి తెలిపారు.త్రిష కథానాయిక. అలీ ఫజల్, పంకజ్ త్రిపాఠీ, శింబు మలయాళ నటుడు జోజు జార్జ్, హీరో గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మీ ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741